www.vishalabharati.com
epaper:vishalabharati.com

సోమవారం, హైదరాబాద్
16.09.2024
సంపుటి:2 సంచిక:323

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక



# రాజీనామా చేస్తా...

- రెండు రోజుల్లో సీఎం పదవికి రాజీనామా చేస్తా
- కేజ్రీవాల్ సంచలన ప్రకటన
- త్వరలో కొత్త సీఎంను ప్రకటిస్తామని హామీ
- నవంబర్‌లో ఎన్నికలు నిర్వహించాలని ఈసీకి విజ్ఞప్తి
- ఓటర్లే తన భవిష్యత్తు నిర్ణయిస్తారని వ్యాఖ్య

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**
ఢిల్లీ సీఎం అర్వింద్ కేజ్రీవాల్ అగ్ని పరీక్షకు సిద్ధమయ్యారు. లిక్కర్ పాలసీ కేసు, రాజకీయ పరిణామాల నడుమ కేజ్రీవాల్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. రెండు రోజుల్లో తన సీఎం పదవికి రాజీనామా చేయనున్నట్లు ప్రకటించారు. లిక్కర్ పాలసీ కేసులో సుప్రీం కోర్టు నుంచి బెయిల్ పొందిన రెండు రోజుల తర్వాత అర్వింద్ కేజ్రీవాల్ ఆదివారం ఆమ్ ఆద్మీ పార్టీ ప్రధాన కార్యాలయానికి చేరుకున్నారు. పార్టీ నేతలు, కార్యకర్తలతో సమావేశమైన అనంతరం సీఎం కేజ్రీవాల్ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. రెండు రోజుల తర్వాత రాజీనామా చేయబోతున్నట్లు ప్రకటించారు. సీఎం కుర్చీలో కూర్చోనని, కేజ్రీవాల్ నిజాయితీపరుడని ఓటర్లు తీర్పు ఇచ్చే వరకు ఆ కుర్చీలో కూర్చునే ప్రసక్తే లేదని వెల్లడించారు. ఆప్ కష్టాల్లో ఉన్నప్పుడు భగవంతుడే తమతో ఉండి ముందుకు నడిపించాడని కేజ్రీవాల్ అన్నారు. దేవుడిచ్చిన ధైర్యంతో శత్రువులతో పోరాడతామని చెప్పారు. నవంబర్‌లో ఢిల్లీ ఎన్నికలు నిర్వహించాలని కేజ్రీవాల్ ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేశారు. ఓటర్లే తన భవిష్యత్తు నిర్ణయిస్తారని వ్యాఖ్యానించారు. ఆప్ నాయకులు సత్యేందర్ జైన్, అమానతుల్లా ఖాన్ ఇంకా జైల్లోనే

..మిగతా 2 లో



# రేవంత్ గాంధీ భవన్ కు రావాల్సిందే..

- వారానికి ఇద్దరు మంత్రులు గాంధీ భవన్‌కు రావాలి
- టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్
- గాంధీ భవన్‌లో బాధ్యతలు స్వీకరణ
- హాజరైన సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం, మంత్రులు
- గన్ పార్క్ వద్ద అమరులకు నివాళి
- ప్రమాణ స్వీకారానికి తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు



**విశాల భారతి,స్టేట్ బ్యూరో:**
తెలంగాణ పీసీసీ చీఫ్‌గా ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్ బాధ్యతలు స్వీకరించారు. ఆదివారం మధ్యాహ్నం సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, దీపాదాస్ మున్షీ సమక్షంలో గాంధీభవన్‌లోని ఆయన చాంబర్‌లో టీపీసీసీ చీఫ్‌గా చార్జ్ తీసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహేశ్ కుమార్‌కు జెండాను ఇచ్చి, పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. కాగా, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ గన్ పార్క్ నుంచి గాంధీభవన్ వరకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో భారీ ర్యాలీగా వచ్చారు.

**నేను పీసీపీ చీఫ్ అవుతాననుకోలేదు.**
టీపీసీసీగా ప్రమాణ చేసిన అనంతరం మహేశ్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ 'నేను పీసీసీ అధ్యక్షుడు అయినా కార్యకర్తగానే ఉంటాను. ఇద్దరు విభిన్నమైన వ్యక్తులతో కలిసి పని చేశాను ఒకరు ఉత్తమ్ కుమార్ రెడ్డి, మరొకరు రేవంత్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీలో ప్రజాస్వామిక స్వేచ్ఛ ఎక్కువ. అసెంబ్లీ ఎన్నికల్లో సీనియర్ నాయకులు అందరినీ కోఆర్డినేట్ చేయాల్సి వచ్చింది. ఇప్పుడు ఆ అవకాశం లేకుండా పోయింది అందరూ కలిసి పని చేస్తున్నారు. నాకు గాంధీ

..మిగతా 2 లో

## త్వరలో 35వేల ఉద్యోగ ప్రకటనలు

- ఈ సం 65వేల ఉద్యోగాలు భర్తీ చేశాం
- పంద్రాగస్టులోపే రూ.2 లక్షల రుణమాఫీ చేశాం
- రాజినామా చేస్తానన్న హరీష్ రావు ఎక్కడ.?
- కార్యకర్తల జోలికి వస్తే ఉపేక్షించేది లేదు
- ప్రభుత్వం, పార్టీ జోడెద్దులుగా సాగాలి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
ప్రభుత్వం, పార్టీ జోడెద్దులుగా సాగాలనే ఉద్దేశంతో అధిష్ఠానం బలహీన వర్గాలకు చెందిన మహేశ్‌కుమార్ గౌడ్‌ను పీసీసీ అధ్యక్షునిగా ఎంపిక చేసిందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. నూతన పీసీసీ అధ్యక్షుని ఆధ్వర్యంలో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల్ని జనంలోకి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. గాంధీభవన్‌లో నిర్వహించిన టీపీసీసీ బాధ్యతల స్వీకరణ సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, కాంగ్రెస్ హామీలపై స్పష్టమైన ప్రకటనలు చేశారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం పంద్రాగస్టులోపే రూ.2 లక్షల రుణమాఫీ చేసి చూపించామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. వ్యవసాయ రుణం రూ.2 లక్షలకు పైగా ఉన్న రైతులు భయపడొద్దని, అందరికి న్యాయం చేస్తామని తెలిపారు. రుణమాఫీ చేస్తే రాజీనామాకు సిద్ధమన్న హరీశ్‌రావు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. ఇప్పటికే 30వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్న రేవంత్‌రెడ్డి, ఈ ఏడాది చివరి నాటికి మరో 35వేల ఉద్యోగ ప్రకటనలు చేస్తామని హామీ ఇచ్చారు. ఒక్క ఏడాదిలోనే 65వేల నింపిన ఘనత కాంగ్రెస్

..మిగతా 2 లో

# రుణమాఫీపై కొండారెడ్డిపల్లి చౌరస్తాలో చర్చకు సిద్ధమా

- సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీష్ రావు సవాల్
- వెంకటాపురంలో 82మంది రైతులు ఎలా చనిపోయారు
- రియల్‌ఎస్టేట్ వ్యాపారం కోసమే ఫోర్త్ సిటీ



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అరకొర రుణమాఫీ ఘనత తన పుణ్యమేనని మాజీమంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు. రుణమాఫీ అయిందో లేదో సీఎం సొంతూరు కొండారెడ్డిపల్లి చౌరస్తాలో చర్చకు సిద్ధమా అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి హరీశ్‌రావు సవాల్ విసిరారు. రైతు రుణమాఫీ జరిగితే సురేందర్ రెడ్డి ఎందుకు ఆత్మహత్య చేసుకున్నాడని ప్రశ్నించారు. సిద్దిపేట వెంకటాపురం గ్రామంలో 82మంది రైతులకు రుణమాఫీ కాలేదని వివరాలు పంపిస్తానని మాఫీ చేయాలన్నారు. రైతు భరోసా ఇవ్వకుండా

..మిగతా 2 లో



## సెప్టెంబర్ 17న ప్రజాపాలనా దినోత్సవం

**- సీఎస్ శాంతికుమారి**

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** ఈనెల 17న పబ్లిక్ గార్డెన్లో ప్రజాపాలనా దినోత్సవం నిర్వహించనున్నట్లు సీఎస్ శాంతికుమారి వెల్లడించారు. ఆ రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించి అనంతరం పబ్లిక్ గార్డెన్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొంటారని సీఎస్ శాంతి కుమారి తెలిపారు. పబ్లిక్ గార్డెన్లో పోలీస్ గౌరవ వందనం స్వీకరించి ప్రసంగిస్తారన్నారు.ప్రజాపాలన దినోత్సవం ఏర్పాట్లపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో

..మిగతా 2 లో



## ఎన్నికల ప్రచారం కోసం కదిలిన మోడీ

- దోడాలో ఎన్నికల సభతో రికార్డు
- దశాబ్దాల తరవాత దోడాకు ప్రధాని

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
ప్రధానిగా పగ్గాలు చేపట్టిన నాటి నుంచి వినూత్న నిర్ణయాలతో దూసుకు పోతున్న ప్రధాని నరేంద్రమోదీ మరో సంచలనానికి తెరతీసారు. ఎర్రకోటపై బుల్లెట్ ప్రూఫ్ గ్లాస్ ప్రొటెక్షన్ లేకుండానే గత 11 ఏళ్లుగా ప్రసంగిస్తూ వస్తున్న మోదీ.. ఇప్పుడు జమ్ము కశ్మీర్‌లో అత్యంత సున్నిత ప్రాంతమైన దోడా జిల్లా ఎన్నికల ర్యాలీలో శనివారం పాల్గొన్నారు. కాశ్మీర్‌లో పదేళ్ల తర్వాత అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఎన్నికలకు అన్ని పార్టీలు తమ పూర్తి బలాన్ని ఇచ్చాయి. బీజేపీ కూడా మిషన్ 50లో నిమగ్నమై ఉంది. ఈ లోయ ప్రాంతంలో కమలం వికసించాలని బీజేపీ ప్రయత్నిస్తోంది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా తర్వాత ఇప్పుడు ప్రధాని నరేంద్ర మోదీ కశ్మీర్ నుంచి ఎన్నికల సందడి చేస్తున్నారు. శనివారం ఉదయం 11 గంటలకు దోడాలో జరిగిన ర్యాలీలో ప్రధాని మోదీ ప్రసంగించి చరిత్ర సృష్టించారు. నాలుగు దశాబ్దాల తర్వాత అంటే 45 ఏళ్ల తర్వాత ఓ ప్రధానమంత్రికి ఇదే తొలి ర్యాలీ కావడం విశేషం. 1979లో ఇందిరా గాంధీ దోడాలో ర్యాలీ నిర్వహించారు. దోడా అనేక దశాబ్దాలుగా తీవ్రవాదంతో ప్రభావితమైంది. ర్యాలీకి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ర్యాలీ జరిగే ప్రదేశాన్ని డ్రోన్లతో పర్యవేక్షించారు. దీని కోసం మొత్తం కాంప్లెక్స్‌ను

..మిగతా 2 లో

# భట్టి విక్రమార్కకు అరుదైన గౌరవం

- భట్టికి నోబెల్ శాంతి శిఖరాగ్ర సమావేశానికి ఆహ్వానం
- ఒత్తిడిలో ప్రపంచ సమస్యల పరిష్కారానికి కార్యాచరణ



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు అరుదైన గౌరవం దక్కింది. నోబెల్ శాంతి శిఖరాగ్ర సమావేశానికి ఆహ్వానం అందింది. ఈనెల 18 నుంచి 21వ తేదీ వరకు మెక్సికో దేశంలో న్యూవోలియోన్లోని మోంటిగ్రో నగరంలో జరగనున్న 19వ ప్రపంచ నోబెల్ శాంతి శిఖరాగ్ర సమావేశానికి హాజరు కావాల్సిందిగా భట్టి విక్రమార్కను నిర్వాహకులు ఆహ్వానించారు. "ప్రగతి కోసం శాంతి" అనే ప్రధాన అజెండాతో ఈ సమావేశాలు జరగనున్నాయి. 200వ వేడుకలో నోబెల్ గ్రహీతలు, ప్రపంచ శాంతి న్యాయవాదుల సామూహిక విజ్ఞానాన్ని ఉపయోగించుకోవడమే లక్ష్యంగా ఈ సమావేశాలు నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు ఆహ్వానంలో తెలిపారు. ఒత్తిడితో కూడిన ప్రపంచ సమస్యల పరిష్కారానికి కార్యాచరణ, వ్యూహాలను ఈ శిఖరాగ్ర సమావేశంలో రూపొందిస్తామని ఆహ్వాన పత్రికలో పేర్కొన్నారు.



## రాముడు ఎవరు.. మాకు తెలియదే..

- తమినాడు గవర్నర్ కీలక వ్యాఖ్యలు
- మంత్రి ఉదయనిధి స్టాలిన్ పై పరోక్ష విమర్శలు

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**
శ్రీ రాముడి గురించి తమిళులకు తెలియదంటూ ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆదివారం ఓ కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్ రాముడు ఉత్తర భారతానికే దేవుడు అన్న భావనను తమిళనాడు ప్రజల్లో కల్పించారని చెప్పారు. తమిళనాడు యువతకు భారత సంస్కృతి గురించి తెలియకుండా చేశారని ఆరోపించారు. రాముడు తమిళనాడులో తిరగని చోటు లేదని, అయినా ఇక్కడి వారికి రాముడంటే తెలియదన్నారు. సనాతన ధర్మంపై సీఎం స్టాలిన్ తనయుడు, రాష్ట్ర మంత్రి ఉదయనిధి స్టాలిన్ గతంలో చేసిన

..మిగతా 2 లో

# అంతరిక్షం నుంచి ఓటు వేయనున్న సునీతా విలియమ్స్

- అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఓటు.. ఓటు వేయడం ప్రజల బాధ్యత.
- అంతరిక్షం నుంచి ఓటు వేయడం నాకు దక్కిన అద్భుత అవకాశం



**విశాలభారతి,వెబ్ డెస్క్:**
అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోని (ఐఎస్ఎస్) నాసా వ్యోమగాములు సునీతా విలియమ్స్, బారీ విల్‌మోర్‌ల తిరుగుప్రయాణం బోయింగ్ స్టార్‌లైనర్‌లో సాంకేతిక లోపాల కారణంగా వాయిదా పడింది. ఐఎస్ఎస్‌లో చిక్కుకుపోయిన వారిని నాసా వచ్చే ఏడాది భూమ్మీదకు సురక్షితంగా చేర్చేందుకు ఏర్పాట్లు చేస్తోంది. మరోవైపు, త్వరలో అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఈ ఇద్దరు వ్యోమగాములు అంతరిక్ష కేంద్రంలోనే తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఈ విషయాన్ని సునీతా విలియమ్స్ స్వయంగా చెప్పారు. "ఓటు వేయడం ప్రజల బాధ్యత. ఇక అంతరిక్షం నుంచి ఓటు వేయడం నాకు దక్కిన అద్భుత అవకాశం" అని ఆమె వ్యాఖ్యానించారు.
అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం, అంతరిక్షంలో ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం నాసా ఉద్యోగులకు 1997 నుంచి అందుబాటులో ఉంది. ఈ హక్కును కల్పిస్తూ అప్పట్లో టెక్సాస్ రాష్ట్రం ఓ చట్టాన్ని తెచ్చింది. ఈ ప్రక్రియలో భాగంగా జాన్సన్ స్పేస్ సెంటర్‌లోని మిషన్ కంట్రోల్ కేంద్రం నుంచి ఐఎస్ఎస్‌లోని వ్యోమగాములకు ఎన్‌క్రిప్షన్ చేసిన ఎలక్ట్రానిక్ బాలెట్‌ను పంపిస్తారు. దీన్ని తెరిచేందుకు వీలుగా వారికి పాస్‌వర్డ్స్‌ను ఈమెయిల్‌లో పంపిస్తారు. వీటి సాయంతో ఆస్ట్రోనాట్స్ ఓటు హక్కు

..మిగతా 2 లో

# ఐటీ భూములు తాకట్టు పెడితే పెట్టుబడులేలా వస్తాయి..?

- ఇప్పటికే 400 ఎకరాల భూమి తాకట్టు
- రూ.10 వేల కోట్ల రుణంకై యత్నం
- బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
హైదరాబాద్లో ఐటీ, అనుబంధ పరిశ్రమలకు కేటాయించడానికి ఉద్దేశించిన భూమిని రేవంత్ సర్కార్ ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీలకు తాకట్టు పెట్టాలని చూస్తోందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. సుమారు 400 ఎకరాల భూమిని తాకట్టు పెట్టి రూ.10 వేల కోట్ల రుణాన్ని తీసుకోవడానికి ప్రభుత్వం యత్నిస్తోందని ట్విట్టర్ వేదికగా తెలిపారు. నగరం చుట్టుపక్కల ఐటీ, అనుబంధ రంగాల పరిశ్రమలు వచ్చి, తెలంగాణ యువతకు ఉద్యోగాల కల్పన జరగాలి కానీ, ఈ భూములు తాకట్టు పెడితే కొత్త పరిశ్రమలు ఎలా వస్తాయని ప్రశ్నించారు. ఈ ప్రతిపాదన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మరోవైపు ఎమ్మెల్యేలను ప్రలోభ పెట్టి పార్టీలో చేర్చుకుని, ఇప్పుడు తమవారని చెప్పుకోలేని కాంగ్రెస్ పరిస్థితిని చూస్తే జాలేస్తోందని కేటీఆర్ అన్నారు. ఎమ్మెల్యేల వివాదంపై మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేసిన కామెంట్స్పై ఆయన మండిపడ్డారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఇళ్ల చుట్టూ తిరిగి వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి, ఇప్పుడు వారు వారు వివాదం పెట్టుకుంటే మాకేంటి సంబంధం అనటం సరికాదన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఇళ్ల చుట్టు తిరిగి వారికి కాంగ్రెస్ కండువాలు కప్పిన వారు ఎవరని, ఇంత నీతిమాలిన రాజకీయం ఎందుకని ప్రశ్నించారు. మీరు మీ అతి తెలివితో

..మిగతా 2 లో





## రాముడు ఎవరు..మాకు తెలియదే..

**మొదటిపేజీ తరువాయి**

వ్యాఖ్యలపై గవర్నర్ స్పందించారు. 'కొందరు గతంలో సనాతన ధర్మాన్ని డెంగ్యూ,మలేరియా వైరస్‌లతో పోల్చారు. వారికేమైందో తెలియదు కానీ ఆ అంశంపై ఇప్పుడేం మాట్లాడటం లేదు. ఒక్కసారిగా మూగబోయారు' అని ఉదయనిధిని పరోక్షంగా విమర్శించారు. డీఎంకే ప్రభుత్వానికి, గవర్నర్‌కి మధ్య తీవ్రస్థాయిలో విభేదాలున్నాయి. ప్రభుత్వంపై గవర్నర్ బహిరంగంగానే విమర్శలు చేస్తుంటారు. తాజాగా తమిళనాడులో ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థులు కనీసం రెండంకెల సంఖ్యను కూడా గుర్తించలేని స్థితిలో ఉన్నారని గవర్నర్ విమర్శించారు.

# రుణమాఫీపై కొండారెడ్డిపల్లి చౌరస్తాలో చర్చకు సిద్ధమా



**మొదటిపేజీ తరువాయి**

మోసం చేశారని సీఎంను ఉద్దేశించి ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన హరీశ్ రావు , సీఎంపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. నాటి కేసీఆర్ సర్కార్ ముందుచూపుతో ఫార్మాసిటీకి సేకరించిన భూమిని రియల్ఎస్టేట్ వ్యాపారం కోసమే ఫోర్త్ సిటీ అంటూ రేవంత్ కొత్త రాగం ఎత్తుకున్నారని హరీశ్‌రావు ఆక్షేపించారు. మరోసారి అధికారం తమదే అన్న సీఎం వ్యాఖ్యలపై, దేశంలో ఎక్కడచూసినా కాంగ్రెస్ ఒక్కసారి మాత్రమే అధికారంలో ఉంటుందని మాజీమంత్రి హరీశ్రావు విమర్శించారు. ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లో ఐదేళ్లకే కాంగ్రెస్ సర్కార్ గద్దె దింపేశారని గుర్తు చేశారు. అదృష్టం కొద్దీ గెలిచిన రేవంత్‌రెడ్డి ఐదేళ్లు మాత్రమే పదవిలో ఉంటారని వ్యాఖ్యానించారు. రూ.5లక్షల విద్యా భరోసా కార్డు ఇస్తామని మోసం చేసింది రేవంత్‌రెడ్డి కాదా? అని హరీశ్రావు ప్రశ్నించారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి మోసం చేసింది మీరు కాదా? సీఎం పదవిలో కూర్చున్న వ్యక్తి హుందాగా మాట్లాడాలని హరీశ్రావు హితవు పలికారు. రుణమాఫీ విషయంలో సీఎం ఒకరకంగా, వ్యవసాయశాఖ మంత్రి మరొకరకంగా చెబుతున్నారని ధ్వజమెత్తారు. వానాకాలం రైతు భరోసా ఇప్పటి వరకు ఇవ్వలేదన్న ఆయన, అన్ని పంటలకు బోనస్ అని చెప్పి అంతా బోగస్ చేసిందెవరని నిలదీశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడి ప్లాన్ సీఎందే తానని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలతో రూఢి అయిందని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. పదే పదే తన ఎత్తుపై మాట్లాడటం సరికాదన్న హరీశ్‌రావు, హుందాగా వ్యవహరించాలని రేవంత్‌రెడ్డికి సూచించారు.



## రేవంత్ గాంధీ భవన్ కు రావాల్సిందే..

**మొదటిపేజీ తరువాయి**

భవన్‌తో 40 ఏళ్ల అనుబంధం ఉంది. నేను పీసీసీ చీఫ్ అవుతానని అనుకోలేదు. నాకు ఇన్నీ రోజులు పదవి ఎందుకు రాలేదు? అని ఎప్పుడు అనుకోలేదు. నా పని నేను చేసుకుంటూ వెళ్లాను. అందుకే నాకు ఎమ్మెల్సీ వచ్చింది. ఇప్పుడు పీసీసీ పదవి వచ్చింది. నాకు భేషజాలు లేవు. గాంధీ భవన్‌లో పవర్ సెంటర్లు లేవు. ఒక్కటే పవర్ సెంటర్ రాహుల్ గాంధీ పవర్ సెంటర్. ప్రతీ రోజు గాంధీ భవన్‌లో ఆరు గంటలు ఉంటాను. ప్రతీ వారం ఒక ఇద్దరు మంత్రులు గాంధీ భవన్‌కు రావాలి. బుధవారం ఒకరు.. శుక్రవారం మరో మంత్రి అందుబాటులో ఉండాలి. నెలకు ఒకసారి సీఎం కూడా గాంధీభవన్‌కు రావాలి. కౌశిక్ రెడ్డి వాడిన భాష వలన గాంధీ అనుచరులు వాళ్ళ ఇంటి మీద దాడి చేశారు. కేసీఆర్ సీఎం అయ్యాక భాష మారిపోయింది. కేసీఆర్‌కు భాషకు రేవంత్ కూడా తన భాషతోనే సమాధానం చెప్పాడు. అందుకే మనం అధికారంలోకి వచ్చాము. బీఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియాను సోషల్ సెన్స్ లేకుండా వాడుతున్నారు'అంటూ విమర్శలు చేశారు. అన్ని వర్గాల ప్రజలకు సముచిత స్థానం కల్పిస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన పార్టీ అధిష్ఠానం, ముఖ్యమంత్రి రేవంత్, రాష్ట్ర నేతలకు ధన్యవాదాలు తెలిపారు.

**బాధ్యతలు స్వీకరించిన మహేశ్ కుమార్ గౌడ్**

తెలంగాణ పీసీసీ చీఫ్‌గా ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్ బాధ్యతలు స్వీకరించారు. ఆదివారం మధ్యాహ్నం సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, దీపాదాస్ మున్షీ సమక్షంలో గాంధీభవన్‌లోని ఆయన చాంబర్‌లో టీపీసీసీ చీఫ్‌గా చార్జ్ తీసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహేశ్ కుమార్‌కు జెండాను ఇచ్చి, పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. కాగా, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ గన్ పార్క్ నుంచి గాంధీభవన్ వరకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో భారీ ర్యాలీగా వచ్చారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్‌గౌడ్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు సముచిత స్థానం కల్పిస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన పార్టీ అధిష్ఠానం, ముఖ్యమంత్రి రేవంత్, రాష్ట్ర నేతలకు ధన్యవాదాలు తెలిపారు.

## త్వరలో 35వేల ఉద్యోగ ప్రకటనలు

**మొదటిపేజీ తరువాయి**

ప్రభుత్వానికే దక్కుతుందని తెలిపారు.కాంగ్రెస్ కార్యకర్తల జోలికి ఎవరైనా వస్తే ఉపేక్షించేది లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. అరెకపూడిగాంధీ, కౌశిక్‌రెడ్డి వ్యవహారంపై పరోక్షంగా స్పందించిన రేవంత్, మా ఇంటికి వస్తామని బెదిరిస్తే, మావారే వెళ్లి వారి పనిపట్టారన్నారు. మహేశ్‌కుమార్‌గౌడ్ సౌమ్యుడు అని ఎవరైనా తోకజాడిస్తే, ఆయన వెనుక నేనున్నానన్న విషయం మరచిపోవద్దని స్పష్టం చేశారు. ఇప్పటివరకు జరిగిన ఎన్నికలు, విజయాలు సెమీఫైనల్స్ మాత్రమేనని రేవంత్ స్పష్టం చేశారు. రాహుల్‌గాంధీని ప్రధానిగా చేసినప్పుడే మనం ఫైనల్స్‌లో విజయం సాధించినట్లు అప్పటివరకు విశ్రమించవద్దని పిలుపునిచ్చారు. 1994 నుంచి రాష్ట్రంలో ప్రతిపార్టీ రెండుసార్లు చొప్పున గెలిచిందని, కాంగ్రెస్ కూడా కచ్చితంగా వరసగా రెండుసార్లు అధికారంలోకి వస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీకి సేవ చేసిన ప్రతి ఒక్కరికి సముచిత పదవులు, ప్రాధాన్యం ఇచ్చి గౌరవిస్తుందని ఇందుకు పీసీసీ అధ్యక్షునిగా మహేశ్‌కుమార్‌గౌడ్ నియామకమే నిదర్శమని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మరుసటి రోజు నుంచే హామీలు అమలు ప్రారంభించామన్నారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కోసం ప్రతి నెలా రూ.400 కోట్లు చెల్లిస్తున్నామన్న భట్టి, ఒకే విడతలో రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేసి చూపించామని తెలిపారు. ప్రజల కోసం సంపద సృష్టిస్తున్నామన్న డిప్యూటీ సీఎం, మళ్లీ ప్రజలకు పంచుతున్నామని వివరించారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కార్యకర్తలు ఎంతో కీలకమని రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జ్ దీపాదాస్ మున్షీ అన్నారు. త్వరలో జరిగే స్థానికసంస్థల ఎన్నికలు పార్టీకి, నేతలకు సవాలు వంటివని వ్యాఖ్యానించారు. బీజేపీ మతతత్వ రాజకీయాలపై పోరాడాలని అందరం సంకల్పం తీసుకుందామన్న ఆమె, పార్టీ క్రమశిక్షణ విషయంలో తాను కఠినంగానే ఉంటానని స్పష్టం చేశారు.



## రాజీనామా చేస్తా...

ఉన్నారని, త్వరలోనే వారు బయటకు వస్తారని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. జైల్లో ఎన్నో పుస్తకాలు చదివానని, రామాయణం, భగవద్గీత, భగత్ సింగ్ జైలు డైరీని తన వెంట తెచ్చుకున్నాని చెప్పారు. ఆప్ నుంచి మరొకరు సీఎం అవుతారని, కొత్త సీఎం ఎంపిక కోసం రెండు, మూడ్రోజుల్లో పార్టీ సమావేశం నిర్వహిస్తామన్నారు. బీజేపీ ఆప్‌లో చీలికలు తెచ్చి ఢిల్లీలో అధికారంలోకి రావాలని కుట్రలు చేసిందని ఆరోపించారు. అక్రమంగా జైల్లో పెట్టి ఎన్ని ఇబ్బందులకు గురి చేసినా రాజ్యాంగాన్ని రక్షించాలనే ఇన్నాళ్లు రాజీనామా చేయలేదన్నారు. జైలు నుంచి ప్రభుత్వాన్ని ఎందుకు నడపకూడదని సుప్రీం కోర్టే ప్రశ్నించిందని గుర్తు చేశారు.

## సెప్టెంబర్ 17న ప్రజాపాలనా దినోత్సవం



**మొదటిపేజీ తరువాయి**

సీఎస్ శాంతికుమారి సమీక్ష నిర్వహించారు. కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లను చేయాలని సంబంధిత అధికారులను సీఎస్ ఆదేశించారు. సభా స్థలంలో మౌలిక సదుపాయాల కల్పన, ఆహ్వానితుల వాహనాలకు పార్కింగ్ సదుపాయం, శానిటేషన్, భద్రతా తదితర ఏర్పాట్లను చేపట్టాలని శాంతికుమారి అన్నారు. అదే రోజున గణేష్ నిమజ్జనం ఉన్నందున ట్రాఫిక్కు అంతరాయం కలుగకుండా చూడాలని పోలీస్ అధికారులకు సూచించారు.




## అంతరిక్షం నుంచి ఓటు వేయనున్న సునీతా విలియమ్స్

**మొదటిపేజీ తరువాయి**

వినియోగించుకుంటారు. ఆ తరువాత ఎలక్ట్రానిక్ బాలెట్స్‌ను తిరిగి భూమికి పంపిస్తారు. ఇప్పటికే పలువురు నాసా వ్యోమగాములు అంతరిక్షంలో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ అరుదైన గుర్తింపు సొంతం చేసుకున్న తొలి వ్యోమగామిగా డేవిడ్ వుల్ఫ్ నిలిచారు. మిర్ అంతరిక్ష కేంద్రంలో ఆయన తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. 2020లో మరో వ్యోమగామి కేట్ రూబిన్స్.. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఓటు వేశారు. ఇక ఎలక్ట్రానిక్ బాలెట్ల కోసం తాము ఇప్పటికే అభ్యర్థన పంపించినట్లు నానా ఆస్ట్రోనాట్ బారీ విల్‌మోర్ తాజాగా మీడియాకు తెలిపారు.



## ఐటీ భూములు తాకట్టు పెడితే పెట్టుబడులేలా వస్తాయి..?

**మొదటిపేజీ తరువాయి**

హైకోర్టును మోసం చేద్దాం అనుకుంటున్నారు కానీ, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని ట్విట్టర్లో పోస్ట్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గురుకులాలపై చిన్నచూపు చూస్తోందని మాజీ మంత్రి కేటీఆర్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ఒకటో తేదీన జీతాలు అని ఇవ్వటం లేదని, సమయానికి ఇవ్వకపోతే వాళ్ల కుటుంబాలు గడిచేదెలా అని ప్రశ్నించారు. గురుకులాల్లో విద్యార్థుల ఆరోగ్యానికి రక్షణ లేదు, వారి ప్రాణాలకు భరోసా లేదని, ఇప్పుడు జీతాలు సమయానికి ఇవ్వకుండా గురుకుల ఉద్యోగుల కుటుంబాలు రోడ్డున పడేస్తారా అంటూ మండిపడ్డారు. విద్యా సంవత్సరం ప్రారంభమై మూడు నెలలు గడిచినా ఏనాడైనా విద్యా శాఖ మీద రివ్యూ చేశారా? అని ప్రశ్నించారు. సకాలంలో వేతనాలు రాకపోతే గురుకుల ఉద్యోగులకు నెల గడిచేది ఎలా అంటూ అడిగారు.

ప్రజాస్వామ్యం జవాబుదారీతనం ఆధారంగానే వర్ధిల్లుతుంది కానీ, దౌర్జన్యం పరంగా కాదని కేటీఆర్ అన్నారు. ప్రజాస్వామ్యం, ప్రజల హక్కుల గురించి నిత్యం చెప్పే రాహుల్ గాంధీ మాటలను అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవం సందర్భంగా గుర్తు చేయాలనుకుంటున్నానని తెలిపారు. కానీ, తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి దానిని తుంగలో తొక్కితే రాహుల్ గాంధీ కళ్లు మూసుకున్నారని విమర్శించారు.



## ఎన్నికల ప్రచారం కోసం కదిలిన మోడీ

**మొదటిపేజీ తరువాయి**

సీల్ చేశారు. పరిసర ప్రాంతాల్లో భద్రతను కూడా కట్టుదిట్టం చేశారు. దోడాలో ప్రధాని ర్యాలీ చీనాబ్ ప్రాంతంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుంది. దోడా చీనాబ్ ప్రాంతంగా ప్రసిద్ధి చెందింది. చీనాబ్ ప్రాంతంలో ఎనిమిది అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. అవి దోడా, దోడా వెస్ట్, భదర్వా, కిష్త్వార్, ఇంద్రవాల్, పదర్`నాగసేని, రాంబన్, బనిహాల్. బీజేపీ మిషన్ 50కి అన్ని సీట్లు కీలకం. జమ్మూలోని మొత్తం 43 స్థానాల్లో బీజేపీ పోటీ చేస్తోంది. గతంలో 1979లో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ ఇక్కడ సమావేశం నిర్వహించారు. 2014 అసెంబ్లీ ఎన్నికల మధ్య పక్కనే ఉన్న కిష్త్వార్ జిల్లాలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించారు. చీనాబ్ ప్రాంతంగా పేరొందిన జమ్మూ కశ్మీర్‌లో ప్రస్తుతం ప్రధాని నరేంద్ర మోదీ 13 రోజుల్లో మూడు ఎన్నికల ర్యాలీలు నిర్వహించనున్నారు. ఈ ర్యాలీలు జమ్మూ కశ్మీర్‌లో మిషన్ 50 గమ్యాన్ని చేరుకోవడానికి బీజేపీ ప్లాన్ చేస్తుంది. ఈ ర్యాలీల ద్వారా బీజేపీ ప్రత్యర్థుల దుష్ప్రచారానికి మోదీ కౌంటర్ ఇచ్చారు. సెప్టెంబర్ 18, సెప్టెంబర్ 25, అక్టోబర్ 1 తేదీల్లో జమ్మూ కశ్మీర్‌లో మూడు దశల్లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. కేంద్ర పాలిత ప్రాంతంగా అవతరించిన తర్వాత జమ్మూకశ్మీర్‌లో తొలిసారిగా అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. అందువల్ల బీజేపీతో సహా ఇప్పటి వరకు ఇక్కడ అధికారంలో ఉన్న ప్రాంతీయ పార్టీలకు ఈ ఎన్నికలు ప్రతిష్ఠాత్మకమని చెప్పవచ్చు. ప్రధానమంత్రి మోదీ మూడు ర్యాలీలు బీజేపీ తన మిషన్‌ను పూర్తి చేయడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. జమ్మూకశ్మీర్‌లోని 90 అసెంబ్లీ స్థానాలకు మూడు దశల్లో పోలింగ్ జరుగుతోంది. మొదటి దశ ఓటింగ్ సెప్టెంబర్ 18న, రెండో, మూడో దశ ఓటింగ్ సెప్టెంబర్ 25, అక్టోబర్ 1న జరగనుంది. అక్టోబర్ 8న ఫలితాలు రానున్నాయి. ఆగస్ట్ 31న జమ్మూ కాశ్మీర్, హర్యానా అసెంబ్లీ ఎన్నికల తేదీలను ఎన్నికల సంఘం ప్రకటించింది. దీని తర్వాత ప్రధాని మోదీ జమ్మూ కాశ్మీర్‌లో పర్యటించడం ఇదే తొలిసారి.

దోడా తర్వాత ప్రధాని మోదీ హర్యానాకు వెళ్లనున్నారు. మోదీ ఈ బహిరంగ సభతో ఆ రాష్ట్రంలో బీజేపీ ఎన్నికల ప్రచారానికి శంఖారావం పూరించనున్నారు. ఆర్టికల్ 370 రద్దు సహా ఇతర అంశాలు ఈ ఎన్నికల్లో ప్రభావం చూపించనుండగా.. దాదాపు పదేళ్ల తర్వాత జమ్ముకశ్మీర్‌కు ఎన్నికలు జరగనుండగా.. అవి మూడు దశల్లో జరగనున్నాయి. జమ్ము మొదటి నుంచి భారతీయ జనతా పార్టీకి స్ట్రాంగ్ హోల్డ్‌గా ఉండగా.. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో దాదాపు 25 స్థానాల్లో విజయం సాధించింది. ఆ తర్వాత ఇప్పుడే శాసనసభ ఎన్నికలు జరగనుండగా.. బీజేపీ తమపట్టు నిలుపుకునేందుకు మోదీ బహిరంగసభ ఉపకరిస్తుందని అక్కడి నేతలు ఆశిస్తున్నారు. 2019లో ఆర్టికల్ 370 రద్దు సహా ఆ రాష్ట్రాక్రి ప్రత్యేకపతిపత్తి ఎత్తేసిన తర్వాత జరుగుతున్న తొలిసారి జరుగుతున్న ఎన్నికలు కావడంతో దేశం యావత్ ఈ ఎన్నికలను ఆసక్తిగా గమనిస్తోంది. జమోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఎన్నో మార్పులు చోటుచేసుకోగా.. లాల్‌చౌక్‌పై దాదాపు 73 ఏళ్ల తర్వాత భారత జెండా ప్రజల మధ్య ఎగురేయడం చాలా గొప్పవిషయంగా రాజకీయ విశ్లేషకులు చెబుతారు. మోదీ దేశంలో ఎన్నో ప్రాంతాలకు వెళ్లిన మొదటి ప్రధానిగానూ రికార్డు సృష్టించారు. లక్ష దీవులకు వెళ్లి కుర్చీ వేసుకుని తీరంలో కూర్చుంటేనే.. మాల్దీవుల టూరిజం కూసాలు కదిలి పోయాయి. అప్పటి వరకూ చైనా పంచన చేరి భారత్‌ను ఇబ్బంది పెడుతూ వస్తున్న మాల్దీవుల సర్కారు.. దెబ్బకు దెయ్యం వదిలి దారికి వచ్చింది. తొలిసారి ప్రధానిగా ఎన్నికైన తర్వాత 2015లో ఆఫ్ఘనిస్థాన్‌కు వెళ్లిన మోదీ.. కాబూల్ నుంచి ఆకస్మికంగా లాహోర్ వెళ్లడం అప్పట్లో సంచలం సృష్టించింది.



## ప్రైవేటు ఉపాధ్యాయులకు 5 లక్షల బీమా హర్షణీయం

- ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి కృతజ్ఞతలు
- ప్రైవేటు పాఠశాల అసోసియేషన్ జిల్లా జిల్లా అధ్యక్షులు పి వెంకటేష్, గౌరవ అధ్యక్షులు డి.జగన్మోహన్ రావు

**పటాన్‌చెరు,విశాలభారతి** ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులకు పటాన్ చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఐదు లక్షల ప్రమాద బీమా అందిస్తామని ప్రకటించడం పట్ల ప్రైవేటు పాఠశాల అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తీసుకున్న ఈ నిర్ణయం ఆయన ఉదార స్వభావానికి నిదర్శనమని ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పి.వెంకటేష్, గౌరవ అధ్యక్షులు డి.జగన్మోహన్ రావు పేర్కొన్నారు. ఆదివారం వారు మాట్లాడుతూ పటాన్ చెరు పట్టణ శివారులో గల జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన పటాన్ చెరు నియోజకవర్గ ప్రైవేటు పాఠశాలల గురుపూజోత్సవంలో పటాన్ చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పాల్గొనడం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయులకు తన సొంత నిధులతో ప్రమాద బీమా అందజేస్తున్నట్లు ప్రకటించారని వారు సంతోషం వ్యక్తం చేశారు. ప్రైవేటు పాఠశాలల్లో ప్రభుత్వ నిబంధనలను ఎక్కడ ఉల్లంఘించకుండా విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో తమ వంతు పాత్ర పోషిస్తున్నట్లు చెప్పారు. పేద విద్యార్థులను అక్కున చేర్చుకోవడంతో పాటు వారికి స్వచ్ఛందంగా ఉచిత బోధన అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర సలహాదారులు యాదగిరి శేఖర్ రావు, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

- గణేష్ మండపాలను దర్శించుకున్న ఎమ్మెల్యే జీఎంఆర్

**పటాన్ చెరు,విశాలభారతి:**వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని భారతి నగర్, రామచంద్రపురం, అమీన్ పూర్ మున్సిపాలిటీ, పటాన్ చెరు మండలం ఇంద్రేశం గ్రామాల పరిధిలో ఏర్పాటు చేసిన వివిధ వినాయక మండపాలను ఆదివారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలను ప్రారంభించారు. గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రతిష్టాత్మక జాతీయ అవార్డు అందుకున్న ప్రో.నవీన్ కుమార్

- గతంలో పలు అవార్డ్స్ కైవసం చేసుకున్న ప్రో.పెరుమాళ్ళ.

**సికింద్రాబాద్, విశాలభారతి:** ఓయూ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్ పెరుమాళ్ల నవీన్ కుమార్ కు ప్రతిష్టాత్మక ఐఈటీఈ జాతీయ అవార్డు ను అందుకున్నారు. ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఎలక్ట్రానిక్స అండ్ టెలిక మ్యూనికేషన్ ఇంజినీర్స్, న్యూఢిల్లీ శ్రీనివాసన్ మెమోరియల్ అవార్డు 2024ను ప్రొఫెసర్ నవీస్ కుమార్ శనివారం మధ్యప్రదేశ్ లోని భోపాల్ జరిగిన ఐఈటిఈ నేషనల్ అవార్డ్స్ 2024 , 67వ, యానువల్ ఐఈటిఈ టెక్నికల్ కన్వెన్షన్ లో ప్రో.నవీన్ కుమార్ అవార్డ్ అందుకున్నారు. ఐదేండ్లుగా ఎలక్ట్రానిక్స్, టెలికమ్యూనికేషన్ ఇంజినీరింగ్కు ఆయన చేసిన విశిష్ట సేవల కు గాను ఈ అవార్డు వరించింది. ప్రొ. నవీన్ కుమార్ 120 కి పైగా పరిశోధనా ప్రచురణలు, ఇస్రోతో అనేక ప్రాజెక్టులు చేశారు. ఓయూలో అధునాతన జీఎన్ఎస్ఎస్ రీసెర్చ్ లాబొరేటరీ స్థాపన లో కీలక భూమిక పోషించారు. ఓయూటీశాట్ ఎంఓయూలో భాగంగా "ఉస్మానియా టీవీ"ని ప్రారంభిం చడంలో ప్రధాన పాత్ర పోషించారు. ప్రొ.నవీన్ కుమార్ కుమార్ కు ప్రతిష్టాత్మక ఐఈటీఈ జాతీయ అవార్డు స్వీకరించిన పట్ల విద్యార్థులు, ప్రొఫెసర్స్ హర్షం వ్యక్తం చేశారు. గతంలో పలు అవార్డ్స్ అందుకున్నారు. ప్రస్తుతం ప్రొ.నవీన్ కుమార్ ఓయూ ఇన్ఫ్రా స్ట్రక్చర్ డైరెక్టర్ గా సేవాలు అందజేస్తున్నారు.

# మెడికల్ కాలేజీలకు డీమ్డ్ యూనివర్సిటీల హోదా ఇవ్వడం దుర్మార్గం

- లింగం గౌడ్
- యుజీసీ తీరు కార్పోరేట్ విద్య వ్యవస్థను ప్రోత్సహించే విధంగా ఉంది

**సికింద్రాబాద్, విశాలభారతి:** ప్రైవేట్ మెడికల్ కాలేజీలకు డీమ్డ్ యూనవర్సిటీ హోదా కల్పిస్తూ యూజీసీ నిర్ణయం తీసుకోవడం పట్ల బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ యూజీసీ నిర్ణయాన్ని తప్పు పట్టారు. యూజీసీ తీరు కార్పోరేట్ విద్య వ్యవస్థను, ధనిక వర్గాలను ప్రోత్సహించే విధంగా ఉందన్నారు. డీమ్డ్ యూనివర్సిటీల వల్ల కన్వీనర్ సీట్లు తగ్గి మెరిట్ విద్యార్థులకు అన్యాయం జరుగుతుందనీ అన్నారు. మెడికల్ కాలేజీలకు ఇష్టం వచ్చినట్లు ఫీజులు వసూలు చేసుకునే అవకాశం యూజీసీ ఇవ్వడం దుర్మార్గం. యూజీసీ తీరుతో బడుగు బలహీన వర్గాలకు చెందిన మెరిట్ విద్యా



ర్థులకు అన్యాయం జరుగుతుందనీ, మెరిట్ ర్యాంక్ సాధించిన పేద విద్యార్థులకు ఉచితంగా మెడిసిన్ చదివే అవకాశం దక్కకుండా పోతుందని అన్నారు. యూజీసీ డీమ్డ్ యూనివర్సిటీల హోదా నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ లింగంగౌడ్ చేశారు.

# భద్రతా నియమాలు పాటించాలి

- సిఐ ప్రమోద్ కుమార్

**ఆమనగల్లు, విశాలభారతి ::** ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం జరుపుకోవాలని సిఐ ప్రమోద్ కుమార్ సూచించారు. ఆదివారం నిమ్మజ్జన నియమాలపై మాట్లాడారు.ఈ నెల 16, 17 తేదీల్లో వినాయక నిమజ్జనానికి చెరువుల్లో, వాగుల్లో విగ్రహాలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిమజ్జన కార్యక్రమాలు చేయాలన్నారు. నిమజ్జన కార్యక్రమానికి వచ్చే భక్తులు మండల యంత్రాగం నిర్దేశించిన ప్రదేశం వరకే అనుమతి మాత్రమే ఉంటుందని,భక్తులు సహకరించాలని సూచించారు. వినాయక




విగ్రహాలను స్వతహాగా నిమజ్జనం చేయరాదన్నారు. గజ ఈతగాళ్లు, క్రేన్ల సహాయంతో మాత్రమే నిమజ్జనం చేయించాలని చెప్పారు. నియమాల ప్రకారం నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా ముగించాలన్నారు.

# రుద్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**చింతపల్లి విశాల భారతి** చింతపల్లి మండల పరిధిలోని గణేష్ నవరాత్రి ఉత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని సాయి గణేష్ రుద్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని భక్తులకు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి మాస మంజుల భాస్కర్ మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను మన హిందువులు దేశవ్యాప్తంగా జరుపుకోవడం ఆ దైవ కృప మనకు కలిగేందుకు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి తొమ్మిది రోజులుగా ఈ కార్యక్రమం కనుల పండుగగా నిర్వహించుకోవడం మన అదృష్టం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, మాజీ



సర్పంచ్ అంగిరేకుల గోవర్ధన్, మద్దెల కృష్ణ గౌడ్, అంగిరేకుల శ్రీకాంత్, పాలకూర కృష్ణ, ఎండి మదార్,కొండూరు రాజేష్,సాయి ఆర్ వేణు యూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మాదాపూర్ మైహోమ్ భుజా గణేషుని లడ్డూ రికార్డ్

- వేలంలో రూ.29 లక్షలు పలికిన గణనాథుని లడ్డు
- బాలాపూర్ గణేష్ లడ్డూ గత రికార్డు బ్రేక్

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**హైదరాబాద్‌లో గణనాథులు ఎంత ఫేమస్సో..ఆయన లడ్డూలకు కూడా అంతే డిమాండ్ ఉంటుంది.నగరంలో ఖైరతాబాద్ మహాగణపతితో పాటు బడా బడా వినాయకులు చాలా ఉంటాయి.కానీ.. అందులో కొన్ని వినాయకుల లడ్డూలకే ఫుల్ క్రేజ్ ఉంటుంది. అందులో బాలాపూర్ లడ్డూ ఫస్ట్ ఉటుందనేది అందరికీ తెలిసిన విషయమే. నగరంలో ఇప్పటివరకు అన్ని రికార్డులు బాలాపూర్ గణేషుని లడ్డూవే. గతేడాది ఏకంగా రూ.27 లక్షలు పలికి.. తెలంగాణలోనే అత్యంత ఖరీదైన లడ్డూగా బాలాపూర్ గణేషుడు రికార్డు సృష్టించాడు. కాగా.. ఈసారి ఆ బాలాపూర్ గణేషుని రికార్డును కూడా బ్రేక్ చేశాడు మాదాపూర్ మైహోమ్ భుజా వినాయకుడు. అత్యంత ఖరీదైన లడ్డూగా మాదాపూర్ మైహోమ్ భుజా గణేషుడు కొత్త రికార్డు సృష్టించాడు. ఎప్పటిలాగానే..



మైహోం భుజా అపార్ట్ మెంట్స్‌లో ప్రతిష్ఠించిన వినాయకుడి లడ్డూకు వేలం పాట నిర్వహించగా.. విశేష స్పందన లభించింది. వేలం పాట అంతే హోరా హోరీగా సాగింది. ఈ హోరా హోరి వేలం పాటలో.. గణేషుని లడ్డూ ఏకంగా 29 లక్షలు పలికింది. ఖమ్మంకు చెందిన కొండపల్లి గణేష్.. వినాయకుడి లడ్డూను రూ. 29 లక్షలకు సొంతం చేసుకున్నాడు. దీంతో.. హైదరాబాద్ మహానగరంలోని అత్యంత ఖరీదైన ధర పలికిన లడ్డూగా.. మైహోం భుజా గణనాథుని లడ్డూ నిలిచింది. అయితే.. ప్రతిసారీ మైహోం భుజాలో నిర్వహించే లడ్డూ వేలానికి ఇదే స్థాయిలో పోటీ ఉంటుండటం గమనార్హం. అయితే.. బాలాపూర్ గణేషుని వేలం సెప్టెంబర్ 17న (మంగళవారం) జరగనుండగా.. మైహోం భుజా గణపతి లడ్డూ వేలం ముందుగానే నిర్వహించారు. దీంతో..బాలాపూర్ గణేషుడు గతేడాది క్రియేట్ చేసిన బెంచ్ మార్కును.. మైహోం భుజా వినాయకుడు బ్రేక్ చేసి.. కొత్త బెంచ్ మార్క్ పెట్టాడు. దీంతో.. మంగళవారం జరగబోయే బాలాపూర్ లడ్డూ వేలంపై అందరి దృష్టి పడింది.మైహోం భుజా గణేషుని లడ్డూనే ఇలా 29 లక్షలు పలికితే.. విపరీతమైన డిమాండ్ ఉన్న బాలాపూర్ లడ్డూ ఇంకెంత పలకనుందోనని ప్రజలు ఇప్పటి నుంచి అంచనాలు వేయటం మొదలుపెట్టేశారు. అయితే.. గతేడాది 27 లక్షలు పలకగా.. ఈసారి కనీసం 30 లక్షలు పలికే అవకాశం ఉందని ఇప్పటి వరకు అందరూ భావించారు. కానీ.. మైహోం భుజా గణేషుడు ఇచ్చిన ఉత్సాహంతో.. ఆ సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉంది.



# 'బాల గణపయ్యకు విశేష పూజలు'

**తుర్కయంజాల్, విశాలభారతి:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి బ్రాహ్మణపల్లిలోని శ్రీశ్రీశ్రీ వేణు గోపాలస్వామి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన బాల గణపతి అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాడు. నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ప్రత్యేకంగా రూపొందించిన బాల గణపయ్యకు ప్రజలు విశేష పూజలు చేస్తున్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఎంతో భక్తి శ్రద్ధలతో గణనాథుడికి పూజలు జరుపుతున్నారు. భజనలు, కీర్తనలతో వినాయకుడి చెంత హోరెత్తుతోంది.

# భార్య కాపురానికి రావడం లేదనే మనస్తాపంతో భర్త ఆత్మహత్య

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** మియాపూర్ పోలీసు స్టేషన్ పరిధిలో ఉరి వేసుకుని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటుచేసుకుంది. మియాపూర్ బస్సు బాడీ బిల్డింగ్ దగ్గర చెట్టుకు ఉరి వేసుకొని రహీం(32) అనే వ్యక్తి బలవన్మరణానికి పాల్పడ్డాడు.తన భార్య కాపురానికి రావడం లేదని మనస్థాపానికి గుర్హై ఉరి వేసుకున్నట్లు సమాచారం.వీరిద్దరిది ప్రేమ వివాహమని తెలిపిన పోలీసులు తెలిపారు.పోలీసుల కథనం ప్రకారం.. తరచూ వీరిద్దరి మధ్య గొడవలు కావడంతో భార్య దూరంగా ఉంటుంది.రహీం శ్రీశైలం వాసి. శ్రీశైలంలో ఆటో డ్రైవర్ గా పని చేసేవాడు. అతడిపై స్థానిక పోలీస్ స్టేషన్లో 498 కేసు కూడా నడుస్తుంది. గొడవల కారణంగా భార్య అరవిందో ఫార్మసీలో లేబర్ పని చేసుకుంటూ ఓ ప్రవేట్ హాస్టల్లో ఉంటుంది. తన భార్యకు కనబడేలా హాస్టల్ పక్కనే ఉన్న చెట్టుకు



ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు రహీం. మృతదేహాన్ని పోలీసులు పోస్ట్ మార్టమ్ నిమిత్తం గాంధీ హాస్పిటల్‌కు తరలించారు.పూర్తి వివరాలు తెలియాల్సివుంది. పోలీసుల ఈ అంశంపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



# చిన్నారులు మట్టి వినాయకులకు పూజలు చేయడం అభినందనీయం

**బోడుప్పల్, విశాలభారతి:** గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 17 డివిజన్ పరిధిలో రామ్ రెడ్డి నగర్ కాలనీ నందు చిన్నారులు సాత్విక్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చేసిన మట్టి వినాయకుని దర్శించుకుని కాలనీలోని పెద్దలు పాల్గొని అన్న ప్రసాదం తీసుకొని ఆ విఘ్నేశ్వరుని కృపకు పాత్రులైనారు ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, మహిళా సోదరులు,పిల్లలూ శివాజీ, అభినవ్,సాయి,అశ్విక్, శ్రీకర్ ఆది,అద్విక్ కి శుభాకాంక్షలు తెలిపారు.



# కార్మికులకు 35 శాతం లాభాలు ప్రకటించాలి

- టి. మణి రామ్ సింగ్ డిమాండ్

**బెల్లంపల్లి, విశాలభారతి** సింగరేణి సంస్థ సాధించిన వాస్తవ లాభాలను ప్రకటించి కార్మికులకు 35 శాతం వాటా వెంటనే చెల్లించాలని టి ఎన్ టి యు సి, జనరల్ సెక్రటరీ మణి రామ్ సింగ్ డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ.. ఆర్థిక సంవత్సరం ముగిసి 6 నెలలు కావస్తున్న ఇప్పటివరకు సంస్థ సాధించిన లాభాలను ప్రకటించలేదన్నారు. సంస్థ ఛైర్మన్ ప్రకటించిన హామీ మేరకు కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల్లో వాటా, దసరా అడ్వాన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టి ఎన్ టి యు సి, నాయకులు గద్దెల నారాయణ, జీవరత్నం, మల్లయ్య, గంగాధర్, గౌడ్ ఎన్ పాండే, ఎండి హసన్, కుమార్, వెంకటేష్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



# అరెకపూడి ఇంటిని బీఆర్ఎస్ కార్యకర్తలు ముట్టడించే అవకాశం

- 200 మంది పోలీసులతో భారీ బందోబస్తు
- గాంధీకి పీఏసీ చైర్మన్ పదవి ఇవ్వడాన్ని జీర్ణించుకోలేకపోతున్న బీఆర్ఎస్
- ఇటీవల కౌశిక్‌రెడ్డి-గాంధీ మధ్య సవాళ్ల పర్వం
- తాజాగా గాంధీ ఇంటికి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ కార్యకర్తలు వస్తారన్న సమాచారం
- అరెకపూడి ఇంటి వద్ద భారీగా పోలీసుల మోహరింపు.

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** గాంధీకి పీఏసీ ఛైర్మన్ పదవి ఇవ్వడాన్ని జీర్ణించుకోలేకపోతోంది బీఆర్ఎస్.ఇటీవల కౌశిక్‌రెడ్డి గాంధీ మధ్య సవాళ్ల పర్వం ముదిరి దాడులు వరకు వెళ్లింది.ఈ నేపథ్యంలో తాజాగా గాంధీ ఇంటికి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ కార్యకర్తలు వస్తారన్న సమాచారంతో అరెకపూడి ఇంటి వద్ద భారీగా పోలీసులు మోహరించారు. బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉందన్న సమాచారంతో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఇంటి వద్ద పోలీసులు భారీగా మోహరించారు. దాదాపు 200 మంది పోలీసులు అప్రమత్తంగా ఉండి బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన గాంధీని పీఏసీ ఛైర్మన్‌గా ప్రభుత్వం నియమించింది.విపక్షాలకు దక్కాల్సిన ప్రజాపద్దుల కమిటీ ఛైర్మన్ పదవిని అరెకపూడికి ఎలా ఇస్తారని బీఆర్ఎస్ ప్రశ్నించింది. ఈ క్రమంలో ఆ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, గాంధీ మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లు నడిచాయి. ఈ క్రమంలో కౌశిక్‌రెడ్డి ఇంటికి గాంధీ తన అనుచరులతో వెళ్లారు. ఈ సందర్భంగా ఉద్రిక్తతలు తలెత్తడంతో పోలీసులు వారిని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.తాజాగా, గాంధీ ఇంటికి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ కార్యకర్తలు రానున్నారన్న సమాచారంతో పోలీసులు ఆయన ఇంటి వద్ద భారీగా మోహరించారు.



# "గూడూరి సీతారాం కథా పురస్కారం" అందుకున్న ఆచార్య సూర్యాధనంజయ్ & పిన్నంశెట్టి కిషన్ లు

**సికింద్రాబాద్, విశాలభారతి:**మానేరు రచయితల సంఘం (మారసం) & రాజన్న సిరిసిల్ల జిల్లా రచయితల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ తొలితరం కథకులు, కవి గూడూరి సీతారాం స్మరణలో గూడూరి సీతారాం ఫౌండేషన్ వారి "గూడూరి సీతారాం కథా పురస్కారం 2024" ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగుశాఖ సీనియర్ ఆచార్యులు సూర్యా ధనంజయ్ అందుకున్నారు. మరో కథా పురస్కారాన్ని శ్రీ పిన్నంశెట్టి కిషన్ అందుకున్నారు. ఆచార్య సూర్యాధనంజయ్ రచన "ఝోలి" కథాసంపుటికి, శ్రీ పిన్నంశెట్టి కిషన్ రచన "మా లెంబాలవాటిక కథలు" కథా సంపుటులు 2024 సంవత్సరానికి గాను ప్రతిష్టాత్మకమైన గూడూరి సీతారాం కథాపురస్కారానికి ఎంపికయ్యాయి.సిరిసిల్ల జిల్లా కేంద్రంలో డా.సి.నారాయణరెడ్డి గ్రంథాలయ సమావేశ మందిరంలో ఈ కార్యక్రమంలో ఆమె ఈ పురస్కారం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాహితీవేత్తలు,ఆహుతులు ఆమెను ఘనంగా సత్కరించి పురస్కారాన్ని ప్రదానం చేశారు. మానేరు రచయితల సంఘం అధ్యక్షులు టి.వి. నారాయణ అధ్యక్షతలో జరిగిన పురస్కార ఈ ప్రదానోత్సవంలో సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, మారసం పూర్వాధ్యక్షులు డా. నలిమెల భాస్కర్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. విశిష్టమైన ఈ పురస్కార ప్రదానోత్సవానికి మహాకవి దాశరథి పురస్కార గ్రహీత జూకంటి జగన్నాథం, పురస్కార ప్రదాత గూడూరి వేణు, ఆత్మీయ అతిథిగా విచ్చేసిన తెలంగాణ టెక్స్టైల్స్ కార్పొరేషన్ పూర్వాధ్యక్షులు గూడూరి ప్రవీణ్ హాజరయ్యారు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు (బాల సాహిత్యం), మారసం వ్యవస్థాపకులు డా. పత్తిపాక మోహన్ పురస్కారాల పరిచయం, స్వాగతోపన్యాసం చేసి పురస్కార గ్రహీతలు పిన్నంశెట్టి కిషన్, ఆచార్య సూర్యాధనంజయ్ లను సభకు పరిచయం చేశారు. అనంతరం పురస్కార గ్రహీతలను ఘనంగా పురస్కార ప్రధానం చేశారు. ఈ వేడుకలో కరీంనగర్, సిరిసిల్ల, జగిత్యాల జిల్లాల సాహితీవేత్తలు, పరిశోధకులు, సాహితీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పలువురు ప్రో.సూర్య దనుంజయ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# తెలంగాణ76వ సాయుధ పోరాట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

**బెల్లంపల్లి విశాల భారతి :**తెలంగాణ రైతాంగం జరిపిన సాయుధ పోరాటాన్ని బీజేపీ వక్రీకరించి మత విద్వేషాలు రెచ్చగొట్టడానికి వాడుకుంటుందని ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య తెలిపారు. బెల్లంపల్లిలో ఆయన మాట్లాడుతూ, కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగిన ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన పోరాటం రైతాంగ సాయుధ పోరాటం అన్నారు. పోరాటంలో 4 వేల మంది అమరులు అయ్యారన్నారు. పోరాటంతో సంబంధం లేని వారు పోరాటానికి మతం రంగు పులిమి తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. సాయుధ పోరాటంలో తమ పాత్ర ఏమి లేకున్నా, ఎన్నడు సాయుధ పోరాటంలో పాలు పంచుకొని బిజెపి పార్టీ ఇప్పుడు హిందూ ముస్లిం మధ్య వైరంగా చిత్రికరించి వాళ్ళ మధ్య చిచ్చుపెట్టి, చరిత్రను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తుందని వారు తెలిపారు. ఈ వాస్తవాలు ప్రజలకు తెలియజేసే బాధ్యత తమపై ఉందని, అలాగే రాష్ట్రవ్యాప్తంగా సాయుధ పోరాటం 76 వార్షికోత్సవాలను రాష్ట్రవ్యాప్తంగా జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్త కమ్యూనిస్టు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

GENERAL NEWS
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్
సోమవారం,
16.09.2024
హైదరాబాద్


# దొడ్డి కొమరయ్య జీవిత చరిత్ర ఆధారంగా సినిమా



**సూర్యాపేట, విశాల భారతి** తెలంగాణ ప్రజల స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం అమరుడైన దొడ్డి కొమురయ్య జీవిత చరిత్ర ఆధారంగా సినిమాను నిర్మిస్తున్నామని, ఆయన పోరాట ప్రతిభను ప్రపంచానికి తెలిసేలా సినిమా తీయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని సినిమా దర్శకుడు సేనాపతి తెలిపారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సిపిఎం పార్టీ ఆఫీసులో దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భూపతి నారాయణ గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణ కమిటీ చైర్మన్ డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్ మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం అంటూ తెలంగాణ ప్రజల స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం తన ప్రాణాన్ని అర్పించిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య చిత్రాన్ని అన్ని కుల సంఘాల సహకారంతో నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. సూర్యాపేట జిల్లా దొడ్డి కొమరయ్య సినిమా కన్వీనర్ భూపతి నారాయణ గౌడ్ మాట్లాడుతూ ప్రతి జిల్లా నుండి కేవలం 10,000 రూపాయల పెట్టుబడి పెట్టే సబ్బండ కులాలకు చెందిన 30మంది సహ నిర్మాతలకు అవకాశం కల్పిస్తున్నట్లు, తెలంగాణలో ఉన్న 33 జిల్లాల నుండి జిల్లాకి 30 మంది సహ నిర్మాతలను తీసుకొని దొడ్డి కొమరయ్య సినిమాని వెయ్యి మందితో నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణానికి గాను సూర్యాపేట జిల్లా నుండి సహ నిర్మాతలుగా డాక్టర్ వి. రామ్మూర్తి యాదవ్, వసంత సత్యనారాయణ పిల్లె, చలమల్ల నరసింహ, తల్లమల్ల హుస్సేన్, కోన మల్లయ్య, బెల్లంకొండ శ్రీరాములు, అప్పం శ్రీనివాసరావు, పోలేపల్లి శ్రీనివాస్, ఎం.వీరేంద్ర వర్మ, మీసాల వెంకటరమణ, బుడిగం నరేష్ కుమార్, గండపనేని ప్రభాకర్ రావు, బి.కృష్ణవేణి చేరారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీలో కో చైర్మన్ గా చలమల్ల నరసింహ, జిల్లా కోకన్వీనర్ గా బెల్లంకొండ శ్రీరాములు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణ కమిటీ జిల్లా చైర్మన్ షేక్ అబ్దుల్ రెహమాన్, ఖమ్మం జిల్లా సహనిర్మాత భూక్య కృష్ణ నాయక్ వివిధ వర్గాలకు చెందిన కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అతిధి బిర్యానీలో చికెన్ లెగ్ ముక్కలకు కోడి ఈకలు

- వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో నీ సచివాలయం నగర్ అతిథి రెస్టారెంట్లో జరిగిన ఘటన.
- ఎల్బీనగర్ జోన్ లో ఇన్ని జరుగుతున్న చోద్యం చూస్తున్న జిహెచ్ఎంసి ,ఫుడ్ సేఫ్టీ అధికారులు.



**ఎల్బీనగర్ ,విశాలభారతి:** బిర్యాని తినడానికి హయత్ నగర్ కి చెందిన మేఘన తన అన్నయ్య తో కలసి వనస్థలిపురం లోని అతిథి బిర్యాని సెంటర్ వెళ్ళారు . అక్కడ ఇచ్చిన బిర్యాని ఆర్డర్ లో చికెన్ లెగ్ ముక్కలకు కోడి ఈకలు రావడంతో కంగుతిన్న మేఘన ఇలా ఎంటి అని అతిథి సెంటర్ యజమానినీ అడగ్గా సరైన సమాధానం చెప్పకుండా మీరు చదువుకున్నవారేనని కస్టమర్ మేఘన పై ఎదురుదాడి చేసి మీరు ఏమి చేసుకుంటారో చేసుకోండి ,మాకు కూడా పెద్దలతో మాకు పరిచయాలు ఉన్నాయని కస్టమర్ కి నిర్లక్ష్యంగా దుర్భాషలతో అతిథి రెస్టారెంట్ యాజమాన్యం సమాధానం ఇచ్చారని ఆమె తెలిపారు. దీంతో కస్టమర్ఫుడ్ సేఫ్టీ అధికారులకు ఫిర్యాదు చేశారు.



# ప్రైవేటు ఉపాధ్యాయులకు 5 లక్షల బీమా హర్షణీయం

- ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి కృతజ్ఞతలు
- ప్రైవేటు పాఠశాల అసోసియేషన్ జిల్లా జిల్లా అధ్యక్షులు పి వెంకటేష్, గౌరవ అధ్యక్షులు డి.జగన్మోహన్ రావు

**పటాన్ చెరు,విశాలభారతి** ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులకు పటాన్ చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఐదు లక్షల ప్రమాద బీమా అందిస్తామని ప్రకటించడం పట్ల ప్రైవేటు పాఠశాల అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తీసుకున్న ఈ నిర్ణయం ఆయన ఉదార స్వభావానికి నిదర్శనమని ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పి.వెంకటేష్, గౌరవ అధ్యక్షులు డి.జగన్మోహన్ రావు పేర్కొన్నారు. ఆదివారం వారు మాట్లాడుతూ పటాన్ చెరు పట్టణ శివారులో గల జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన పటాన్ చెరు నియోజకవర్గ ప్రైవేటు పాఠశాలల గురుపూజోత్సవంలో పటాన్ చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పాల్గొనడం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయులకు తన సొంత నిధులతో ప్రమాద బీమా అందజేస్తున్నట్లు ప్రకటించారని వారు సంతోషం వ్యక్తం చేశారు. ప్రైవేటు పాఠశాలల్లో ప్రభుత్వ నిబంధనలను ఎక్కడ ఉల్లంఘించకుండా విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో తమ వంతు పాత్ర పోషిస్తున్నట్లు చెప్పారు. పేద విద్యార్థులను అక్కున చేర్చుకోవడంతో పాటు వారికి స్వచ్ఛందంగా ఉచిత బోధన అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర సలహాదారులు యాదగిరి శేఖర్ రావు, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# ఆర్థిక ఊబిలో జిల్లా రియల్ వ్యాపారులు

- ఎల్ఆర్ఎస్ పై స్పష్టత ఇవ్వండి

**సూర్యాపేట, విశాలభారతి** ఎల్ఆర్ఎస్ పై ప్రభుత్వం ఇప్పటికైనా స్పష్టత ఇవ్వాలని రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు, తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు పంతంగి వీరస్వామి గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. పాత వెంచర్ల ప్లాట్ల రిజిస్ట్రేషన్ కోసం ఎదురుచూస్తున్న ప్రజలు ప్రభుత్వం పది వేల రూపాయలు మీ సేవ ద్వారా ఎల్ఆర్ఎస్ కోసం రియల్ ఎస్టేట్ వ్యాపారుల నుండి కట్టించుకొన్న ప్రభుత్వం నేటికీ దానిపై స్పష్టత ఇవ్వలేదన్నారు. పట్టా పాస్ బుక్ పై ఒక ఎకరం లోపు ఉన్న భూములను రిజిస్ట్రేషన్ చేసే విధంగా ప్రభుత్వం జీవో జారీ చేయాలని డిమాండ్ చేశారు. పేదలు వారి కుటుంబ అవసరాల నిమిత్తం,కూతుళ్ళ పెళ్లిళ్ల కోసం ఒక్కొక్క రూపాయి వెనకేసుకొని చిన్నపాటి భూములను కొనుగోలు చేశారన్నారు. అట్టి భూములపై కూడా ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చేసేందుకు వెనకాడితే పేదలు మరింత ఆర్థిక కూబిలోకి వెళ్లే ఆస్కారం ఉందన్నారు. ఒక ఎకరం పైబడిన భూములపై కన్వర్షన్ మీద రిజిస్ట్రేషన్ చేయాలని చెప్పారు. భూముల కొనుగోలుపై రియల్ ఎస్టేట్ వ్యాపారులు అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి నేడు దీన స్థితికి దిగజారారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయేతర భూమిని తమ అవసరాల కోసం గ్రామపంచాయతీ పట్టా పాస్ బుక్ నుండి లే ఔట్లలో జిపిఏ చేసుకున్న వెంచర్ ఫ్లాట్లకు ప్రభుత్వం రిజిస్ట్రేషన్ ఆపడం వల్ల సామాన్య ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని, అవి రిజిస్ట్రేషన్ అయ్యేటట్టు ప్రభుత్వ మార్గదర్శకాలు విడుదల చేయాలని, దానిని కూడా పునరాలోచించి యజమనూలు తమకి అవసరం ఉన్నంత వరకే అమ్ముకునే వెసులుబాటు గతంలో ఉన్నట్లే కల్పించాలని కోరారు. ప్రభుత్వం వీటిపై సానుకూల నిర్ణయం తీసుకోకపోతే కొందరు ఆత్మహత్య చేసుకునే పరిస్థితుల్లో కూడా ఉన్నారన్నారు. లేనిచో గతంలో మీ సేవలో ఎల్ఆర్ఎస్ కొరకు కట్టిన ఫీజుపై ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చేసే విధంగా జీఓ జారీ చేయాలని కోరారు. సూర్యాపేట జిల్లాలో 14వ వార్డు లోని కృష్ణ కాలనీలో గత 20 సంవత్సరాల క్రితమే 8 గంటల స్థలం రిజిస్ట్రేషన్ ఆఫీస్ కోసం ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని,కావున నూతన భవన నిర్మాణానికి నిధులు కేటాయించి నూతన భవన నిర్మాణం నిర్మించాలని ఆయన అన్నారు. ధరణి వెబ్సైట్లో పాత డిజిటల్ ను యాప్ తీసేసారని, అలా తీయడం వల్ల రైతులకు పేర్లు ఆన్లైన్లో రావట్లేదు వాటిని కూడా రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. పది వేల రూపాయలు కట్టిన ఎల్ ఆర్ ఎస్ ను పరిష్కరించాలని, వెంచర్ల ప్లాట్లను నాలా కన్వెన్షన్ కింద రిజిస్ట్రేషన్ అయ్యేటట్టు దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరాలోచించి మరో నూతన జీఓని విడుదల చేయాలని కోరారు.



# వాడవాడలా గణేష్ నవరాత్రులు

- మునగనూరులో వేముల బ్రదర్స్ అన్నదానం
- మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి ప్రత్యేక పూజలు

**తుర్కయంజాల్, విశాలభారతి:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. పురపాలికలోని మునగనూరు 15వ వార్డు శ్రీరామానుజ నగర్ కమ్యూనిటీ హాల్ లో ప్రతిష్టించిన గణనాథుని మండపం వద్ద ఆదివారం కౌన్సిలర్ వేముల స్వాతి అమరేందర్ రెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్న ప్రసాదాలు వడ్డించారు. కాలనీ అధ్యక్షులు పాండురంగయ్య, బ్యాంకు డైరెక్టర్ దోమలపల్లి అంజయ్య, మాజీ ఎంపీటీసీ నక్క స్రవంతి రమేష్ గౌడ్, గుత్తా వెంకట్ రెడ్డి, శంకర్ నాయక్, స్వామి, నరసింహ,నరేందర్ రెడ్డి, మాధవ్ రెడ్డి, వంశీచందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# వినాయకునికి ప్రత్యేక పూజలు..



**బాల్కొండ, విశాల భారతి** భీమ్‌గల్ పట్టణంలోని న్యూ బస్టాండ్ పక్కన ఉన్న విగ్నేశ్వర కాలనీలోని వినాయక మండపం వద్ద సత్యనారాయణ వ్రత పూజ నిర్వహించారు. విఘ్నేశ్వర కాలనిలోని భక్తులు సతి సమేతంగా ఈ ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో వినాయక నవరాత్రి వేడుకలను నిర్వహిస్తున్నారు. వినాయక నవరాత్రి ఉత్సవంలో భాగంగా ఆదివారం ఉదయం ప్రత్యేక సత్యనారాయణ వ్రత పూజ అర్చన మొదలు పూజ కార్యక్రమం అనంతరం అన్న ప్రసాదం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయక మండపం వద్ద అన్న ప్రసాదం కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని వినాయకుని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో విగ్నేశ్వర కాలనీ భక్తులు గంగాధర్, మురళీ,విజయ్, అరవింద్, శ్యామ్,రాజ్,కిషోర్,చరణ్,త్రిలోక్ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# ఓవర్ లోడ్ తో రోడ్లు ధ్వంసం

- పట్టించుకోని మైనింగ్, రెవెన్యూ శాఖ అధికారులు

**భీమదేవరపల్లి విశాల భారతి** కరీంనగర్ హనుమకొండ జాతీయ రహదారి పనులకు మండల కేంద్రం నుండి పెద్ద పెద్ద టిప్పర్లతో పరిమితికి మించి మట్టిని తరలిస్తున్నారు. వాహనాలు అధిక వేగంతో పోవడంతో దుమ్ము లేచి వెనుక వెళ్లే వాహనాలు పై పడి ప్రమాదం చోటు చేసుకుంటున్నాయాని సీపీఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ.. ఇటీవలే ఎలుకతుర్తి సిద్దిపేట్ నూతనంగా వేసిన రోడ్డు ప్రారంభానికి ముందే ధ్వంసం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మట్టిని తరలించే వాహనాల డ్రైవర్ మద్యం మత్తులో వాహనాలు నడుపుతూన్నారని ఆరోపించారు. ఇట్టి విషయంపై గతంలో అధికారులకు తెలిపిన చర్యలు శూన్యం అన్నారు. మండలంలో జరుగుతున్న అక్రమ మట్టి దందాపై, పరిమితికి మించి లోడుతో వెళుతున్న , వాహనాలపై వెంటనే అధికార యంత్రాంగం చర్యలు తీసుకోకపోతే భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో వాహనాలను అడ్డుకొని పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని రాష్ట్ర సమితి సభ్యుడు ఆదరి శ్రీనివాస్ హెచ్చరించారు.



# ఘనంగా భజన కార్యక్రమాలు

- అలరించిన యువతరం యూత్ గణేష్ మండలి

**ధర్పల్లి విశాల భారతి** ధర్పల్లి మండలం వాడి గ్రామంలో శనివారం రాత్రి భజన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించామని యువతరం యూత్ అధ్యక్షులు పడకంటి మహేందర్ తెలిపారు. నిజామాబాద్ స్ఫూర్తి కల్చరల్ అకాడమీ భజన, ఆర్కెస్ట్రా బృందం ఆంజనేయులు, శ్రీనివాస్ రెడ్డి, యోగేష్ జోషి, కర్క రమేష్, విజయ్, ప్రవీణ్ లచే యువతరం యూత్ గణేశుని వద్ద భజన కార్యక్రమాలు నిర్వహించగా మండలంలోని వివిధ గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా గాయకులు రాంపూర్ విజయ్, కర్క రమేష్, రామడుగు ప్రవీణ్, జలంధర్, మోహన్ రెడ్డిలు ఆలపించిన భక్తి గీతాలు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి. గణపతి, దేవి, అయ్యప్ప, వెంకటేశ్వరుని, నరసింహుని, శ్రీ రాముని,అంజన్న, నాగన్న పాటలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా అధ్యక్షులు మహేందర్ మాట్లాడుతూ.. గణపతి నవరాత్రులు అంటేనే భజన కార్యక్రమాలని, యువకులను ఒక చోటికి చేర్చేందుకు బాలగంగాధర్ తిలక్ ఆనాడు ఈ పండగను ప్రారంభించారని అన్నారు. మా యూత్ వద్ద ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమం నిర్వహించిన రోజే భజన కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వి డి సి అధ్యక్షులు రవి రెడ్డి, యువకులు భాస్కర్, నవీన్, ప్రాన్,శ్రీకాంత్, వెంకటేష్ ప్రసాద్, సతీష్, సాయి, , ప్రణయ్,ప్రసాద్, అరుణ్, సందీప్, రోహిత్, శ్రవణ్, ఋతిక్, రంజిత్, కార్తీక్, భక్తులు లింగాపురం సాయిలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ప్రతియేట ప్రశాంతంగా గణేష్ ఉత్సవాలు

**సూర్యాపేట, విశాల భారతి** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పదో వార్డు కుప్పిరెడ్డి గూడెంలో గత కొన్ని సంవత్సరాలుగా ప్రశాంత వాతావరణంలో ఆదర్శ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ నాయకులు పందిరి మల్లేష్ తెలిపారు. ఆదివారం ఆదర్శ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. గత ఎనిమిది రోజులుగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఉత్సవాలు నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను అభినందించారు. రేపు జరిగే నిమజ్జనం ఉత్సవాన్ని ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కమిటీకి సూచించారు. వినాయకుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో తూలతూగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు నవీన్, పవన్, నరేష్, సురేష్, పోతురాజు నాగరాజు,కిరణ్, రవి, వెంకన్న, హుస్సేన్, కోటి, వినయ్, కట్ట కృష్ణయ్య, ఆదిమల్ల కృష్ణ, కనుకు వెంకన్న, శేఖర్ రెడ్డి ఉన్నారు.



# వినాయక మండపంలో ఘనంగా పూజలు

**సైదాపూర్, విశాల భారతి** సైదాపూర్ మండలంలోని ఎగ్లాస్పూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన వరసిద్ధి గణనాథుని దర్శించుకుని నర్సింగోజు సంగీత శ్రీనివాస్,అక్కినపల్లి స్వరూప వేణు దంపతులు ప్రత్యేక పూజలు చేసారు. ఎంతో కనుల పండుగగా భక్తి శ్రద్దలతో సాగుతున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం గ్రామంలో ఏర్పాటు చేసిన మహా అన్న ప్రసాదం చేశారు. ఈ కార్యక్రమంలో తిప్పబత్తిని సతీష్, తీగల రఘుపతి, రాజు,రమేష్, దేవయ్య,అభిలాష్,రామ్,చరణ్, ఎల్లమ్మ,వెంకటవ్వ,దివ్యశ్రీ,సమీర్, హైమంత్, వేణు తదితరులు పాల్గొన్నారు.




# ఘననాథుని పూజలో గోలి శ్రీనివాసరెడ్డి


**ఆమనగల్లు, విశాలభారతి :** ఆమనగల్లు మున్సిపాలిటీ శివాలయం నగర్ కాలనీలో నెలకొల్పిన శివశక్తి యూత్ గణనాథుని ప్రత్యేక పూజల్లో రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ దుర్గయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు వారిని సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంగలి రఘు,అవ్వారి శివ లింగం,ఎంగలి యాదగిరి , ఎంగలిరమేష్, సుభాష్, మహేష్ నేత, కుమార్ గౌడ్, తరుణ్ తరుణ్ నాయక్,ఆకాష్, అరుణ్ నాయక్, శాంతన్, యశ్వంత్, అక్షయ్,శివ,శివమణి,ప్రణీత,స్ఫూర్తి కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# పేదల డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డికి ఘనంగా సన్మానం

- మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్

**వనపర్తి, విశాల భారతి:** అంకితభావంతో పనిచేసే గొప్ప సేవకుడు, పేద ప్రజలకు నిస్వార్థ సేవలు అందించడంలో విశ్వేశ్వర్ రెడ్డికి సాటి లేరని మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్ అన్నారు. ఆదివారం డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి 75వ జన్మదినాన్ని పురస్కరించుకుని పలువురుతో కలిసి ఆయన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సుదీర్ఘంగా గాంధీ చౌక్ లో క్లినిక్ ఏర్పాటు చేసి ఎంతోమందికి సేవలందించి పేదల డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి అని గుర్తింపు తెచ్చుకున్నారని ఆయన అన్నారు. ఆయన ఉత్తమ సేవలు ఎందరికో ఆదర్శనీయమని కొనియాడారు. డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి లాంటి వ్యక్తులు సమాజానికి ఎంతో అవసరమని ఆయన సేవ చేయడంతో పాటు పలువురు సేవలు చేసేందుకు డాక్టర్లను తయారు చేస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాములు, విష్ణు, బాలస్వామి, నిఖిల్ గౌడ్, రాకేష్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ పంచాయతీలలో అందుబాటులో ఓటర్ల జాబితా

**ఆమనగల్లు, విశాలభారతి ::** తలకొండపల్లి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఓటర్ల జాబితాలు అందుబాటులో ఉంచారు. జాబితాపై అభ్యంతరాలు, పేర్లు లేకుండా ఉంటే ఈ నెల 21వ తేదీలోగా రాతపూర్వకంగా ఫిర్యాదు చేయాలని గ్రామకార్యదర్శులు సూచించారు. ఇచ్చిన ఫిర్యాదులపై విచారణ చేపట్టి పరిష్కరించనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈనెల 29న ఫైనల్ ఓటర్ల జాబితాను ప్రదర్శించేలా అధికారులు ఆదేశించినట్లు వారు తెలిపారు.

# 15 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత

- ఎస్ ఐ సృజన్ కుమార్

**దేవరుప్పుల విశాల భారతి** దేవరుప్పుల మండలం పెద్దమడూరుకు చెందిన చెరుకు నరసింహులు తండ్రి రవి అక్రమంగా 15 క్వింటాల పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాకు ఇంటిలో నిలువ చేసిన బియ్యాన్ని పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమంగా మండలంలో రేషన్ బియ్యం తరలించడం చేసినట్లయితే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోబడును అని దేవరుప్పుల ఎస్ఐ శ్రావణ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది యాకేష్ పాల్గొన్నారు

# విజయ డెయిరీ జిల్లా అధ్యక్షుడిగా కాసారపు ధర్మారెడ్డి

**దేవరుప్పుల విశాల భారతి** జిల్లాలోని విజయ డెయిరీ కార్యాలయంలో అన్ని మండలాలకు చెందిన విజయ డెయిరీ పాల ఉత్పత్తి దారుల అధ్యక్షులతో సమావేశం ఏర్పరచుకుని విజయ డెయిరీ పాల ఉత్పత్తి దారుల జిల్లా అధ్యక్షుడిగా దేవరుప్పుల మండలకేంద్రానికి చెందిన కాసారపు ధర్మారెడ్డిని విజయ డెయిరీ పాల ఉత్పత్తి దారుల అధ్యక్షులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు



# వినాయక సన్నిధిలో అన్నదాన కార్యక్రమం

**నరసింహులపేట, విశాలభారతి:** గోపతండ గ్రామ పంచాయతీలో నాయక్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నరసింహుల పేట ఎస్ఐ డి. సురేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ , జిల్లా నాయకులు బొబ్బ సోమిరెడ్డి, ఎస్టీ సెల్ మండల నాయకులు దాస్రురు ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్నిదానాలలో అన్నదానం చాలా గొప్పదని దీన్ని నిర్వహించిన యూత్ సభ్యులను అభినందించారు గిరిజన గ్రామాలలో యూత్ కలిసికట్టుగా ఉండాలని మరియు వినాయక నిమజ్జనంలో అందరూ సహకరించుకుంటూ ఎటువంటి ఆవంచిక సంఘటనలు జరగకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అజ్మెరా రాజేందర్ నాయక్, బద్రు, గ్రామ పార్టీ అధ్యక్షులు అజ్మీర రమేష్, యూత్ అధ్యక్షులు రమేష్, శ్రీను, గ్రామ పెద్దలు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# లక్ష రూపాయలు పలికిన గణేష్ లడ్డూ



**చిట్యాల, విశాలభారతి:** మండలంలోని బొంగుల చెరువు గ్రామంలో ఇటీవల గణేష్ ఉత్సవాలలో ప్రతిష్ఠించిన నవరాత్రులు నియమ నిష్టలతో పూజలు అందుకున్న గణేశుని లడ్డు వేలం పాట వేయగా ఒక లక్ష రూపాయలకు స్థానిక భక్తుడు ఎంపాల్ల రఘుమారెడ్డి గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# గణపతి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**పినపాక, విశాలభారతి:** మండలంలోని గాండ్ల బయ్యారంలో గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నవరాత్రుల వేడుకల్లో ఏడుల్ల బయ్యారం విద్యుత్ శాఖ అధికారి ఏ.ఈ కావ్య, లైన్మెన్ చారి, అటవీ శాఖ అధికారులు సాంబయ్య, శశిరేఖ, అశోక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ ముఖ్య అతిథిగా హాజరైన అటవీ శాఖ, విద్యుత్ శాఖ అధికారులకు ఘన స్వాగతం పలికారు. గత పదిహేను ఏళ్లుగా గాండ్ల బయ్యారంలో గణపతి ఉత్సవాలు జరుపుతున్నామని గణపతి ఉత్సవ కమిటీ వివరించారు. విద్యుత్ శాఖ, అటవీ శాఖ అధికారులు, అనంతరం మహాగణపతి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో విఘ్నాలు తొలగి వెలుగులు నిండాలని, ప్రకృతి కరుణించి విపత్తులు రాకుండా, పాడిపంటలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరారు. మహాగణపతి ఆశీస్సులు ప్రజలఅందరిపై ఉండాలని కోరారు. అనంతరం గాండ్ల బయ్యారం గణపతి ఉత్సవ కమిటీ నిర్వహించిన అన్నదాన కార్యక్రమం లో అన్నదాన కార్యక్రమానికి సుమారు 500 మందికి పైగా హాజరై, అన్న ప్రసాదాన్ని స్వీకరించినట్లు ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డం ఉదయ భాస్కర్, ఎన్నంపల్లి రవి, పోతునూరు సంతోష్, పాపాల వీరబాబు, సనప భరత్, గడ్డం పవన్, నాంపల్లి సాధన్, మామిళ్ళ సాయి, గడ్డం రాజు, శివారపు విజయ్, ధవులూరి భాస్కర్ కట్ల సందీప్ తదితర సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# దైవభక్తి చాటుకున్న యువకులు

- మరిపెడ ఎస్సైలు సతీష్, సంతోష్

**డోర్నకల్ , విశాలభారతి:** గణపతి నవరాత్రుల ఉత్సవం భాగంగా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో బాగుండాలని రామ విలాస్ బజార్ సునార్ సంఘం ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం ఆదివారం రోజున నిర్వహించారు. మహా అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మరిపెడ ఎస్సైలు సతీష్,సంతోష్ పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమం అనంతరం అన్నదాన వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ విఘ్నేశ్వరుని ఆశీర్వాదంతో చేసే వ్యాపారాలలో లాభపేక్ష కలగాలని ఎలాంటి ఆపదలు రాకుండా చూడాలని గణనాధుని కోరుకున్నారు. సునార్ సంఘం కమిటీ సభ్యులు ఎస్సైలు సతీష్,సంతోష్ కు సాల్వతో సత్కరించారు. మరిపెడ పట్టణ కేంద్రంలోనే రామ విలాస్ బజార్ ఎల్లప్పుడూ వ్యాపారాలతో సందడిగా ఉంటుంది.ప్రతి సంవత్సరం గణనాధుని మండపం ఏర్పాటు చేసి మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. యువకులు దైవ భక్తితో విఘ్నేశ్వరుని నెలకొల్పుకొని పూజలు,అన్నదాన కార్యక్రమంలో చురుకుగా పాల్గొని దైవభక్తిని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏడవ వార్డ్ అధ్యక్షులు మాలి బాలాజీ,సునార్ సంఘం గౌరవ అధ్యక్షులు మాలి ప్రతాప్ సింగ్, మాలి రాంసింగ్,మాలి చరణ్,మాలి గణేష్,మునవర్ నాగేశ్వరావు, మాండన్ కరణ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ డాక్టర్ కిషన్ రావు పర్యావరణ యోధులు, బహుముఖ ప్రజ్ఞాశాలి

- మెదక్ ఎంపీ రఘునందన్ రావు
- ఘనంగా కిషన్ రావు సంస్మరణ సభ




**పటాన్ చెరు,విశాలభారతి:** స్వర్గీయ డా క్టర్ అల్లాడి కిషన్ రావు పర్యావరణ యోధులు, బహుముఖ ప్రజ్ఞాశాలి అని మెదక్ ఎంపీ ఎం.రఘునందన్ రావు అన్నారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జిహెచ్ఎంసి మల్టీపర్ప ఫంక్షన్ హాల్లో ఆదివారం అల్లాణి కిషన్ రావు స్మారక కమిటీ, కాలుష్య నివారణ సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పర్యావరణవేత్త, కాలుష్య నివారణ ఉద్యమ యోధుడు స్వర్గీయ డా.ఎ.కిషన్ రావు సంస్మరణ సభ కార్యక్రమంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, ప్రముఖ పర్యావరణవేత్త, ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కిషన్ రావు చిత్రపటానికి పూలమాలలు, పూలను చల్లి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ డాక్టర్ కిషన్ రావుతో తనకు పాత్రికేయుడుగా ఉన్నప్పుడు నుంచి అనుబంధం ఉన్నదన్నారు. ఆయనతో కలిసి పలు ఉద్యమాలకు మద్దతుగా నిల్చానన్నారు. పర్యావరణవేత్తగా, వైద్యునిగా, విద్యావేత్తగా, గోశాల నిర్వాహకులుగా, రాజకీయ నాయకుడిగా, బహుముఖ ప్రజ్ఞను చాటిన ఘనత డాక్టర్ కిషన్ రావుది అని కొనియాడారు. పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఘన వ్యర్థల శుద్ధి కోసం ఏర్పాటు చేసిన రామ్కి పరిశ్రమ వ్యర్థల శుద్ధి చేసిన సంగతేమో కానీ తగలబెట్టిన ఉదంతాలే ఎక్కువ ఉన్నాయి అని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంలో రాంకి సంస్థ పనితీరును పరిశీలించాల్సిన అవసరం ఉన్నదన్నారు. ఇళ్లలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుకోవాలని సూచించారు. పటాన్ చెరు జిహెచ్ఎంసి డివిజన్ పరిధిలో ప్లాస్టిక్, క్యారీ బ్యాగుల వాడకాన్ని అరికట్టాలని కోరారు. ప్రముఖ పర్యావరణవేత్త ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ కిషన్ రావు సేవలు వెలకట్టలేనివి అన్నారు. ఆయన కాలుష్యంపై చేసిన పోరాటాన్ని అంతర్జాతీయ మీడియా సంస్థలు సైతం గుర్తించాయి తెలిపారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సైతం పదవి విరమణ చేసిన అనంతరం నేరుగా డాక్టర్ కిషన్ రావు వద్దకు వచ్చి ఈ ప్రాంతంలో ఉన్న కాలుష్యం పరిశీలించడం జరిగిందన్నారు. కిషన్ రావు స్ఫూర్తితో కాలుష్య పోరాటం కొనసాగించాల్సిన అవసరం ఉన్నదన్నారు. కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ డా.ఎ.కిషన్ రావు పర్యావరణ సంరక్షణ కొరకు, కాలుష్య నివారణ కొరకు అహర్నిశలు శ్రమించిన పర్యావరణ ఉద్యమ యోధుడని కొనియాడారు. అటువంటి గొప్ప వ్యక్తిని స్మరించుకోవడం మనందరి బాధ్యత అని చెప్పారు. కార్యక్రమంలో రామకృష్ణ, తెలంగాణ ప్రాంత సహ సద్భావ ప్రముఖ్ రామకృష్ణ, పారిశ్రామికవేత్త దుర్గ ప్రసాద్, పర్యావరణవేత్త ప్రొఫెసర్ నరసింహ రెడ్డి, జర్నలిస్టు దిలీప్ రెడ్డి, జర్నలిస్ట్, బీజేపీ రాష్ట్ర నాయకులు నరేందర్ రెడ్డి, జెడ్పి వైస్ చైర్మన్ ప్రభాకర్, పర్యావరణవేత్త శిల్ప కృష్ణ, మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, ఐఎన్టి యుసి జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి, డాక్టర్ కిషన్ రావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# సుందరగిరిలోని 2వ వార్డులో మహా అన్నప్రసాదం

**చిగురుమామిడి, విశాల భారతి** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో 2వ వార్డులో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద ఆదివారం రాత్రి అన్న ప్రసాదం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మహాఅన్నప్రసాదాన్ని గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు. ప్రతిరోజు భక్తిశ్రద్ధలతో వినాయకుడి వద్ద పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వినాయకుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని వినాయకుడిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో 2వ వార్డ్ సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. భవిష్యత్తులో వినాయక నవరాత్రి ఉత్సవాలను మరేంతో ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు.



# శోబాయాత్రలో జాగ్రత్తలు తీసుకోవాలి

**నిమర్జనం కు పటిష్ఠ పోలీసు బందోబస్తు.**

**సూర్యాపేట, విశాలభారతి** గణేష్ శోబాయాత్రలో భక్తులు జాగ్రత్తలు తీసుకోవాలని, గణేష్ శోబాయాత్ర, నిమర్జనంకు జిల్లా వ్యాప్తంగా పటిష్ఠ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా బందోబస్తు కు 900 మంది పోలీసు సిబ్బందిని నియమించినట్లు వెల్లడించారు. 180 మంది ట్రైనీ కానిస్టేబుల్స్, ఎన్ సీసీ క్యాడెట్స్. అదనపు ఎస్పీలు ఇద్దరు, డీఎస్పీ లు 4 గురు, 25 మంది ఇన్స్పెక్టర్ లు, 50 మంది ఎస్ ఐ లు, ఎ ఎస్ఐ లు , హెడ్ కానిస్టేబుల్ లు 150 మంది, కానిస్టేబుల్, హోంగార్డ్స్ 400, స్పెషల్ పార్టీ సిబ్బంది, మహిళా సిబ్బంది 40 మంది బందోబస్త్ లో పోలీస్ సిబ్బంది పాల్గొంటారని తెలిపారు. అదే విధంగా జిల్లాలో ముఖ్యమైన నిమజ్జన ప్రాంతాలు సూర్యాపేట పట్టణంలోని సద్దల చెరువు, కోదాడ లో పెద్ద చెరువు, అనంతగిరి లో పాలేరు వాగు, మట్టపల్లి బ్రిడ్జ్, నేరేడుచర్ల లో చల్లపల్లి వద్ద మూసి రివర్, సూర్యాపేట రూరల్ లో మూసి ప్రాజెక్ట్, చింతలపాలెం లో బగ్గమాదారం పుష్కర గాట్, పాలకవీడు లో మహంకాళి గూడెం పుష్కర గాట్, దీనితో పాటుగా జిల్లా వ్యాప్తంగా స్థానిక చెరువులు గుర్తించడం జరిగినదని తెలిపారు. అధికారులు చూపిన ప్రదేశాల్లో నిమర్జనం చేసుకోవాలని, జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన అన్ని విగ్రహాలను సోమవారం రోజున నిమర్జనం పూర్తి చేసుకోవాలని సూచించారు. సోదరభావంతో అందరూ కలిసిమెలిసి ఉత్సవం చేసుకోవాలని , మనోభావాలను గౌరవించాలని అన్నారు.



# చోల్లేడు గణేష్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

**మునుగోడు విశాల భారతి** చోల్లేడు గ్రామంలోని వినాయక నవరాత్రి వేడుకలను ఉత్సవంలో భాగంగా ఆదివారం 9వ రోజు గణేష్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమాన్ని భక్తులకు అందజేశారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం ఎంతో పవిత్రమైంది అన్నారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎంపీటీసీ పద్మరాజు జనిగల ముత్యాలు, మిల్క్ సెంటర్ చైర్మన్ వంగూరు అశోక్, కదిర లింగయ్య, మాజీ ఉప సర్పంచ్ లింగమ్మ,శంకరయ్య ,శివరాత్రి లింగస్వామి ,నవీన్,స్వామినాథ్ ,హరీ, రామ్, అంజయ్య, స్వామి, లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు



# శోభాయాత్రను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి

**బెల్లంపల్లి విశాల భారతి** గణపతి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా శోభాయాత్రను ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సవాల మధ్య నిర్వహించుకోవాలని బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్టలుద్దీన్ తెలిపారు. పట్టణంలోని గాంధీనగర్ లో ఏర్పాటుచేసిన శివ సాయి గణేష్ మండపాన్ని ఆయన సందర్శించి మాట్లాడుతూ..గణేష్ శోభాయాత్రలో నిమజ్జన కార్యక్రమంలో పోలీస్ సూచనలు తప్పకుండా పాటించాలన్నారు. డీజే సౌండ్ సిస్టం కు అనుమతి లేదన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన సిఐ ఎస్ఐ కు ఓ బి సి వైస్ ప్రెసిడెంట్ బండి ప్రభాకర్ యాదవ్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో 2టౌన్ ఎస్ఐ మహేందర్, సీఐ 13వ వార్డు కౌన్సిలర్ బండి ప్రభాకర్ తదితరులు, పాల్గొన్నారు



# వాటర్ ప్లాంట్ ప్రారంభించిన మాజీ సర్పంచ్ లింగం గౌడ్

**షాబాద్ విశాల భారతి** షాబాద్ మండల పరిధిలోని దామర్ల పల్లి లో మాజీ సర్పంచ్ లింగం గౌడ్ వాటర్ ప్లాంట్ ప్రారంభించారు. చాలా కాలంగా నీటి కొరతతో ఇబ్బంది పడుతున్న గ్రామ ప్రజలకు వాటర్ ప్లాంట్ ప్రారంభం తో గ్రామ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.గ్రామ ప్రజల సమక్షంలో మాజీ సర్పంచ్ లింగం గౌడ్ తన కుమరుడితో, శంకరయ్య, గ్రామ పెద్దలతో రిబ్బన్ కటింగ్ చేయించారు.




# రేవెల్లి వినయ్ ఆధ్వరంలో అన్న ప్రసాదం

**మునుగోడు విశాల భారతి** మండల కేంద్రంలోని ఆదివారం వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వినాయక వెంకటేశ్వర కాలనీ 7వ వార్డులో 9వ రోజు మండపాల వద్ద భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం రేవెల్లి వినయ్ రేవెల్లి యాదయ్య మల్లమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు. వినాయకుడి ఆశీస్సులు తో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని వర్షాలు కురిసి పాడి పంటలు బాగుండాలని వినాయకుడిని కోరుకుంటున్నారు



# ఘనంగా అన్నదాన కార్యక్రమం

**చింతపల్లి విశాల భారతి** విఘ్నాలు తొలగి ప్రజలు సుభిక్షంగా ఉండాలని వింజమూర్ బాల గణేష్ కమిటీ సభ్యులు అన్నారు. చింతపల్లి మండల వ్యాప్తంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుపుకోవాలని హిందూ ధర్మాన్ని కాపాడాలని వింజమూరు శివాజీ నగర్ కాలనీలో కొలువుదీరిన గణనాధుని దగ్గర అన్న ప్రసాదం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని నవరాత్రి ఉతలల్లో భక్తిశ్రద్ధలతో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ఘనంగా నవరాత్రులు జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాల గణేష్ ఉత్సవ కమిటీ వింజమూర్ శివాజీ నగర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# కోడెలను తరలిస్తున్న కుబేదారులు

**చింతపల్లి విశాల భారతి** నాగార్జునసాగర్ హైదరాబాద్ హైవే పైన చింతపల్లి గ్రామ శివారులోని వాహన తనిఖీ నిర్వహిస్తుండగా, ఇబ్రహీంపట్నం మండలం, పోచారం గ్రామంనికి చెందిన బైకాని లింగం తండ్రి ఇస్తార్ అను వ్యక్తి కొండమల్లేపల్లి సంతాలో నాలుగు కోడెదూడలు, ఐదు ఆవులు కొనుగోలు చేసి వాటిని గూడ్స్ క్యారియర్ లో వేసుకొని ఎలాంటి మేత, నీళ్ళు ఇవ్వకుండా తాళ్ళతో బిగ్గరగా కట్టి హైదరాబాద్ లో వధించుటకు అక్రమంగా తీసుకెళ్తుండగా క్యారియర్ ను పోలీసులు సీజ్ చేసి, సదరు బైకాని, లింగం, గూడ్స్ క్యారియర్ డ్రైవర్ గంటల గణేష్ పై చింతపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగింది. పట్టుబడి చేసిన 9 కోడెదూడలు, ఆవులను వెటర్నరీ డాక్టర్ వద్దకు తీసుకెళ్లి పరీక్షలు నిర్వహించిన చింతపల్లి ఎస్ఐ యాదయ్య వాటిని తదుపరి పెంపకం గురించి గోశాలకు తరలించడం జరిగినది.



## పట్టించుకోని మిషన్ భగీరథ కాంట్రాక్టర్లు

**మణుగూరు, విశాలభారతి:** మిషన్ భగీరథ పోచంపాడు కంపెనీలో పని చేస్తున్న 40 ఎం.ఎల్.డి కార్మికులు ఐదు నెలలుగా జీతాలు రాని పక్షంలో సెప్టెంబర్ 3 నుండి నిరసనల్లో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో 13వ రోజు నిరసన వ్యక్తం చేశారు. అధికారులు చొరవ చూపి జీతాలు ఇప్పించాలని, లేని పక్షంలో నీటిని నిలిపివేసి విధులు బహిష్కరిస్తామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మొత్తం కూడా మిషన్ భగీరథ నీరు నిలుపుదల అవుతాయని, ప్రజలు చాలా ఇబ్బందికి గురికావాల్సి వస్తుందని సిఐటియు నాయకులు, మిషన్ భగీరథ కార్మికులు ప్రభుత్వ అధికారులను, కాంట్రాక్టులను హెచ్చరించారు. వేతనాలు సరిగా రాక బయట అప్పు పుట్టక, కుటుంబ పోషణకు ఇబ్బందులు పడుతున్నాం అని వాపోయారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఇంటికి సురక్షితమైన మంచినీటిని అందించాలనే ఉద్దేశంతో 43,791 కోట్ల బడ్జెట్ తో గత బీఆర్ఎస్ తెలంగాణ ప్రభుత్వం ఈ మిషన్ భగీరథను ప్రారంభించింది. 16,000 మంది కార్మికులు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పద్ధతిలో పని చేస్తున్నారు. కార్మికులకు ప్రభుత్వం నెలకు రూ.19 వేల జీతం ఇస్తుంటే పోచంపాడు కంపెనీ కంపెనీ, అధికారులు కుమ్మక్కై రూ.13 వేలు మాత్రమే ఇస్తున్నారని వాపోయారు. ఐదు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని కార్మికులు డిమాండ్ చేశారు.

# విద్యా ప్రమాణాల పెంపులో ప్రైవేటు పాఠశాలల పాత్ర కీలకం

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**తొర్రూరు, విశాలభారతి:** విద్యా ప్రమాణాల పెంపులో ప్రైవేటు పాఠశాలల పాత్ర కీలకమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) మహబూబాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని పలు ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను ప్రధానం చేశారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రైవేటు ఉపాధ్యాయులకు పురస్కారాలు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమానికి ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు అనుమాండ్ల దేవేందర్ రెడ్డి ప్రోగ్రాం చైర్మన్ గా వ్యవహరించగా ట్రస్మా జిల్లా అధ్యక్షుడు ముత్తినేని జయప్రకాష్ అధ్యక్షత వహించారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎస్. మధుసూదన్ లతో కలిసి ఎమ్మెల్యే మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా గ్రామీణ ప్రాంతాల్లోని పేద బిడ్డలకు నాణ్యమైన విద్య అందించడంలో ప్రైవేట్ పాఠశాలలు కృషి చేస్తున్నాయని కొనియాడారు. పేద బిడ్డలకు కార్పోరేట్ స్థాయి విద్యను అందిస్తూ వారి అభ్యున్నతికి పాటుపడడంలో ప్రైవేటు పాఠశాలల పాత్ర కీలకమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, ట్రస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ రావు, రాష్ట్ర కోశాధికారి రాఘవేందర్ రెడ్డి, రాష్ట్ర సలహాదారు భూపాల్ రావు, జిల్లా ప్రధాన సలహాదారు శంబారెడ్డి ప్రతినిధులు పాల్గొన్నారు.



## రోడ్డును మరమ్మతులు చేయించిన గుడిపూడి నవీన్ రావు

మరిపెడ, విశాలభారతి: డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ మండలం కేంద్రం నుండి 365 నేషనల్ హైవే సూర్యాపేటకు వెళ్లే రోడ్డు గత భారీ వర్షాల వల్ల భారీగా దెబ్బతింది. అటువైపు వెళ్లే ఆర్టీసీ బస్సులు గిరిపురం ఎక్స్ రోడ్ మీదికి కాకుండా నేషనల్ హైవే నుంచి వెళ్ళిపోవడం జరుగుతుంది. అలా వెళ్లడం వల్ల ప్రయాణికులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. అది గమనించిన గిరిపురం టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పట్ల మల్లయ్య చరవాణి ద్వారా గ్రంథాలయం మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావుకు సమాచారం అందించారు. అందించిన వెంటనే సహృదయంతో మట్టిని తోలించి మరమ్మతులను పూర్తి చేయించడం జరిగింది. పట్ల మల్లయ్య మాట్లాడుతూ ఇంత త్వరగా స్పందించి వెనువెంటనే రోడ్డును మరమ్మత్తు చేయించిన ప్రయాణికులు గిరిపురం వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సోషల్ వారియర్ డోర్నకల్ నియోజకవర్గ పట్ల వంశీ, గ్రామ వాసులు, ప్రయాణికులు ఉన్నారు.



## రైతాంగం నష్టపోకూడదన్నదే ప్రభుత్వ సంకల్పం

- ఇళ్ళు కూలిపోయిన వారికీ ఇందిరమ్మ ఇళ్ళు నిర్మిస్తాం
- రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ ఆత్మవిశ్వాసంతో పని చేస్తుంది.

**నడిగూడెం, విశాలభారతి:** వారం రోజులలో సాగర్ ఎడమ కాలువలో నీరు పారించి పంటలు నష్టపోకుండా రైతాంగాన్ని కాపాడుతామని రాష్ట భారీ నీటి పారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రివర్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కాగిత రామచంద్రాపురం వద్ద ఇటీవల భారీ వర్షాలకు సాగర్ ఎడమ కాలువకు పడిన గండ్ల కు చేపట్టిన మరమ్మత్తు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ పాత్రికేయు లతో మాట్లాడుతూ ఇది ప్రకృతి వైపరీత్యమని ఈ విపత్తుకు రాష్ట్రానికి జరిగిన నష్టం 10,300 కోట్లు ఉంటుందన్నారు. జరిగిన నష్టం వివరాలను కేంద్రానికి నివేదించి కేంద్ర ప్రభుత్వ సహాయం కోరామన్నారు. కేంద్రం సహాయం కోసం ఎదురు చూడకుండా నష్ట నివారణ చర్యలు వెంటనే చేపట్టం జరిగిందన్నారు. విపత్తు సంభవించిన రోజు నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలతో సహా అందరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూన్నామన్నారు. భారీ నుండి అతి భారీగా కురిసిన వర్షాలతో ఖమ్మం, సూర్యాపేట జిల్లాలోని కోదాడ హుజుర్నగర్ ప్రాంతాలలో భారీ నష్టం సంభవించిందని కాగితరామచంద్రాపురం వద్ద గండి పడిన సాగర్ ఎడమ కాలువను నెల రోజుల్లో పునరుద్ధరిస్తా మన్నారు. రేయింబవళ్లు పని చేసేందుకు ఏజెన్సీ ముందుకు వచ్చిందని ఇది అత్యవసర పరిస్థితిగా గుర్తించినందుకే పనులు వేగవంతం చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్వి నందలాల్ పవర్, రెవిన్యూ డివిజనల్ అధికారి సూర్యనారాయణ, తాసిల్దార్ సరిత, ఎంపీడీవో సయ్యద్ ఇమామ్, పిసిసి డెలిగేట్ సభ్యులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, నడిగూడెం, మండల పార్టీ అధ్యక్షులు బూత్కూరి వెంకటరెడ్డి, మోతే మండల పార్టీ అధ్యక్షులు కీసర సంతోస్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నళిని రెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.



## నారాయణపురంలో దళితుని ఇల్లు జప్తి

- నోటీసులు జారీ చేయకుండానే ఆక్రమణ
- కులం పేరుతో దురుసుగా ప్రవర్తించిన ఫైనాన్స్ మేనేజర్ సిబ్బంది
- గ్రామస్తుల ముందే మాదిగా కులానికి ఫైనాన్స్ ఇవ్వొద్దు అంటూ దుర్భాషాలు

**కురవి, విశాల భారతి:** నివాసం ఉండే ఇంటిలోను ఒక్క నెల ఈఎంఐ చెల్లించనందుకు ఎలాంటి నోటీసులు జారీ చేయకుండా ఫైవ్ స్టార్ బిజినెస్ ఫైనాన్స్ ప్రయివేటు లిమిటెడ్ కంపిని వారు దళితుని ఇల్లు జప్తి చేసిన సంఘటన శనివారం నారాయణ పురం గ్రామంలో చోటు చేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలోని నారాయణ పురం గ్రామానికి చెందిన ఇంద్రకంటి రామకృష్ణ ఈ ఏడాది మార్చి నెలలో 266 గజాలు ఉన్న ఇల్లుని మాట్కేజీ ద్వారా తమ భార్య ఇంద్రకంటి లోహిత పేరుమీద ఫైవ్ స్టార్ బిజినెస్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఇఎంఐ ఫైనాన్స్ రూ. 3,50,000 లక్షలు తీసుకోవడం జరిగింది. అందుకు ప్రతినెలా 10 వ తారీకు లోగ రూ. 10,120 వేలు చెల్లించాలని చెప్పారు. ఆ విధంగా 66 నెలలు చెల్లించాలని ఫైనాన్స్ మేనేజర్ చెప్పారు. అదే ప్రకారంగా ప్రతినెలా ఇఎంఐ చెల్లిస్తున్నాను. ఐతే అనివార్య కారణాల వల్ల ఖమ్మం పట్టణ కేంద్రంలో నివాసం ఉంటూ పని చేసుకుంటూ ప్రతి నెల సక్రమంగా ఫైనాన్స్ చెల్లిస్తున్నాను. ఇటీవల భారీ వర్షం ప్రభావం వల్ల పని చేయలేక పోయాను. అలాగే మా తల్లి అనారోగ్యంతో బాధపడుతుంది. అందువల్ల ఈ నెల ఫైనాన్స్ చెల్లించలేదు. అట్టి విషయం ఫైనాన్స్ మేనేజర్ కు చెప్పడం జరిగింది. తమకు ఎలాంటి నోటీసులు జారిచేయకుండా శనివారం మేము అందుబాటులో లేంది చూసి ఫైవ్ స్టార్ బిజినెస్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు చెందిన మహబూబాబాద్ మేనేజర్, నలుగురు సిబ్బంది. నారాయణ పురం గ్రామానికి వచ్చి గ్రామస్తుల ముందు మాదిగా కులానికి ఫైనాన్స్ ఇవ్వొద్దు అంటూ కులం పేరుతో దూశిస్తూ పరువు తీయడమే కాకుండా ఇంటికి తెల్ల సున్నం వేసి ఈ ఆస్తి " ఫైవ్ స్టార్ బిజినెస్ ఫైనాన్స్ లిమిటెడ్" కు చెందినది అని వ్రాసి వెళ్లారని బాధితురాలి భర్త ఇంద్రకంటి రామకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు.



## నిజాం నిరంకుశ పాలనపై కమ్యూనిస్టుల పోరాటం మహోన్నతమైనది

- సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి

**కురవి, విశాలభారతి:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టుల వీరోచత త్యాగాలతో నాటి తెలంగాణలో వెట్టి చాకిరి, బానిస బతుకుల విముక్తి కావింపబడ్డాయని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు. సిపిఐ కురవి మండల సమితి ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 76వ వార్షికోత్సవ నారోత్సవాలలో భాగంగా అమరవీరుల స్తూపం దగ్గర జండా ఆవిష్కరణ నాటి తెలంగాణ వీరులకు జోహార్లు అర్పించి ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ భూస్వామ్య శక్తుల దోపిడీ దొరల ఆగడాలు, రజాకార్ల దాడుల, నిజాం నిరంకుశ పాలనపై కమ్యూనిస్టుల నాయకత్వంలో మహోన్నతమైన ఉద్యమాన్ని సాగించి 3000 మంది ప్రాణాలను బలిపెట్టి 10 లక్షల ఎకరాల భూమిని పంచి ఎలాది గ్రామాలను విముక్తి చేసిన ఘనమైన చరిత్రను మసిపూసి మారేడు కాయలు చేసే విధంగా రెండు మతాల మధ్య పోరాటంగా చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ శక్తులకు సరైన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ముమ్మాటికీ కమ్యూనిస్టుల వీరోచత పోరాటాల వలన నైజాం తోక ముడిచి, నాటి హైదరాబాద్ సంస్థానం భారత్ లో విలీనం కావడానికి తగ్గ పరిస్థితులు ఏర్పడ్డాయనేది, సత్యమని అన్నారు. సాయుధ పోరాట చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, బుర్ర సమ్మయ్య, తురక రమేష్, బుడమ వెంకన్న, దూది కట్ల సారయ్య, పెద్ది శ్రీను, బాబు, నాగేశ్వరరావు, వెంకన్న, సరస్వతి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## హమాలి సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

- హమాలి సంఘం డిమాండ్

**దంతాలపల్లి, విశాలభారతి:** సెప్టెంబరు 30 న చలో హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద ధర్నాను యూజయప్రదం చేయండి. దంతాలపల్లి మండలం పెద్ద ముప్పారంలో వాల్ పోస్టర్ ఆవిష్కరించిన, హమాలి కార్మికులు కార్మిక నాయకులు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేసింది. స్వదేశీ జాతీయత దేశభక్తి పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలను ఆస్తులను అంతస్తులను సహజ వనరులను ఖనిజ సంపదను కార్పొరేట్ సంస్థలకు అమ్మి వారి ఆస్తులను సంపదను పెంచింది కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలపై కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 చట్టాలను నాలుగు 4 కోడు లుగా మార్చి నాలుగు కోట్ల కార్మిక వర్గం సంఘ హక్కులు సమ్మె హక్కులపై దాడికి దిగింది. కార్మిక వర్గం దేశ వ్యాప్త నిరసనలు పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని వాటి అమలును ఆపింది. 3 వా దప అధికారంలోకి రాగానే 100 రోజుల్లో లేబర్ కోడులను అమలు చేస్తానని ప్రకటించింది కేంద్రం బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి బొగ్గు గనులతో సహా అన్ని రంగాల గనులను వేలం పాటలు పెట్టి ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తున్నారు బ్రిటిష్ కాలం నాటి వలసవాతా చట్టాలను సవరించి పౌరులకు స్వేచ్ఛ సత్వారం న్యాయం చేస్తామని మూడు నేరచట్టాలను సవరించి జూలై 1న 2024 నుండి అమలు చేస్తుంది ఈ నేర చట్టాల్లో 90 శాతం యధాతధంగా ఉంచి పేరు మార్చి సెక్షన్లు మార్చింది వలసవాద చట్టాల కంటే మరింత ప్రమాదకరంగా సర్వాధికారాలు పోలీసు యంత్రంగానికి ఇచ్చింది పౌరుల సంఘాల ప్రశ్నించే గొంతుకల పార్టీలపై ఉక్కు పాదం మోపి అనిచి వేసే విధంగా ఈ చట్టాలను సవరించింది ప్రభుత్వ రంగ సంస్థలలో పర్మెంటు కార్మికులను తగ్గించి కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులను నియమిస్తున్నారు సమాన పనికి సమాన వేతనం లేదు కనీస వేతనం అమలు జరగడంలేదు. ఇతర చట్టబద్ధ హక్కులు లేవు ఆశ అంగన్వాడి మధ్యాహ్న భోజనం కేజీ బీవీ తదితర కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులను వెట్టిచాకిరితో పనిచేస్తున్నారు. కార్యక్రమంలో ఊడుగుల గంగయ్య, దేవర సోమయ్య, భూపతి ఉమేష్, గంటి హనుమంతు ,ఆగయ్య, ఆవుల లింగయ్య, కే లింగయ్య, ఈదురు శంకరు ,ధర్మారపు కృష్ణ, ముత్యం రమేష్, ధర్మారపు శంకరయ్య, రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వాలు ప్రజలకు ఉచిత విద్య, వైద్యం అందించాలి...

- కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా, వైద్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నాయి
- అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,నత్తి మైసయ్య

**బోడుప్పల్, విశాలభారతి:** అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, నత్తి మైసయ్య ఆధ్వర్యంలో బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాల సమర్పించే కార్యక్రమం 291 ఆదివారాలుగా బోడుప్పల్లో విజయవంతంగా కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాల సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ విద్య, వైద్య రంగాలు పూర్తిగా కార్పొరేట్ సంస్థల చేతిలో చిక్కడంతో నిరుపేదలకు మెరుగైన విద్యా వైద్యం అందని ద్రాక్ష గానే మిగులుతున్నాయని, తమ పిల్లల చదువుల కోసం,ఆరోగ్యం కోసం తాను సంపాదించిన ఆస్తులు సైతం అమ్ముకునే పరిస్థితి ఉందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కళ్ళు తెరిచి బడ్జెట్లో అధిక నిధులు కేటాయించి విద్యా వైద్య రంగాలను బలోపేతం చేసి సామాన్యులకు కార్పొరేట్ సాయి విద్యా వైద్యాన్ని ఉచితంగా అందించినప్పుడే సమాజంలోని అన్ని వర్గాలు, అన్ని కులాలు అభివృద్ధి చెందుతాయని నత్తి మైసయ్య అన్నారు.ఈ కార్యక్రమంలో భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు బుగ్గ మైసయ్య,రాపోలు శ్రీరాములు గరుగుల యాకయ్య,బండారి సాయి, మూర్తి,బెక్కం శివ,సవరపు బయన్న, శంకర, నాగేష్, నరసింహ, వంశీ తదితరులు పాల్గొన్నారు.



## బీసీలకు సామాజిక న్యాయం జరగాలి

- ధనుంజయ నాయుడు విజ్ఞప్తి

పాలకీడు విశాలభారతి: స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు దాటినప్పటికీ నేటికీ బీసీలకు సామాజిక న్యాయం జరగట్లేదని బీసీ హక్కులసాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఆయన పాలకవీడు పాత్రికేయులతో మాట్లాడుతూ.. దేశ జనాభాలో 56శాతంగా ఉన్న బీసీలకు ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం ఎలాంటి న్యాయం చేయలేదని, బీసీలను ఓట్లు వేసే యంత్రాలుగానే చూస్తున్నారని అన్నారు. బీసీల మధ్య ఐక్యత కొర వడటం వల్లనే ఈ పరిస్థితి దాపురించినదని, ఇంకెంతకాలం బీసీలు మౌనం వహిస్తారని, ప్రజలు గోవులనుకుంటే గతులు మారిపోతాయి గోవుల కొమ్ముల్లోనే కొడవళ్ళు మొలుస్తాయని అన్నారు. బీసీలను ఎవరూ తక్కువ అంచనా వేయొద్దని ఆయన హెచ్చరించారు. త్వరలో చేపట్టబోయే జన గణనలో కులగణను బిజెపి ఎందుకు వ్యతిరేకిస్తుందో ప్రజలకు తెలియజేయాలని, బిజెపి పక్కాగా బీసీల వ్యతిరేక పార్టీ అని స్పష్టమవుతుందని, ఈ విషయంలో తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి మౌనంవీడాలనిఆయన డిమాండ్ చేశారు. బీసీ రుణాల కోసం గతం లో అనేక మంది దరఖాస్తు చేసుకొని ఉన్నారని, వారందరికీ బ్యాంకులతో సంబంధం లేకుండా రుణ సౌకర్యం కల్పించాలని, ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు. బీసీ హక్కుల సాధన సమితి జిల్లా నాయకులు చిలకరాజు శ్రీను, కొట్టు బాబు,కంబాల శ్రీనివాస్,గురవయ్య, కొట్టు ధనమ్మ పాల్గొన్నారు.



## అన్నదానంలో పాల్గొన్న సీతక్క

**కూకట్ పల్లి, విశాలభారతి:** కెపిహెచ్బి డీమార్ట్ రోడ్ లో గణేష్ గ్రౌండ్ లోకి 5వ ఫేస్ అసోసియేషన్ సభ్యులు ఏర్పాటుచేసిన వినాయక అన్నదాన కార్యక్రమానికి తెలంగాణ మంత్రివర్యులు ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ మినిస్టర్ దాసరి అనసూయ గారు, (సీతక్క) అన్నప్రసాద కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా సీతక్క వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసి తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేకల మైఖేల్,రేష్మ ,దిండి అరవింద్ రెడ్డి, శ్రీధర్ చారి,రాజు ముదిరాజ్ ,శేషగిరి నాయుడు, అసోసియేషన్ సభ్యులు ప్రవీణ్ కుమార్ ,చైతన్య వర్మ, తదితరులు పాల్గొన్నారు.



## నరేష్‌నవీన్ ఇంటికి 'రఘు'న్నొచ్చిండు..

**పటాన్ చెరు,విశాలభారతి** మెదక్ పార్లమెంట్ సభ్యులు ఎం.రఘునందన్ రావు ఆదివారం పటాన్ చెరు పట్టణ అధ్యక్షుడు నాగసాని నరేష్ కుమార్ ముదిరాజ్ ఇంటికి వెళ్ళారు. నరేష్ తండ్రి పూర్వ భాజపా సీనియర్ నాయకులు నాగసాని తులసి దాస్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. నరేష్ సోదరుడు, తెలంగాణ ఉద్యమంలో రఘునందన్ రావుతో కలసి పాల్గొన్న తన శిష్యుడు, న్యాయవాది నాగసాని నవీన్ రాజ్ ముదిరాజ్ కుటుంబ సభ్యులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఎంపి రఘునందన్ రావు, తులసి దాస్ పరస్పరం శాలువాలతో సత్కరించుకోవడం జరిగింది. ఎంపీ రఘునందన్ రావు తమ ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులతో కలిసినందుకు నరేష్, నవీన్ సంతోషం వ్యక్తం చేశారు, ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక











# ఘనంగా సైమా-2024 అవార్డ్స్ వేడుకలు



ఉత్తమ చిత్రం భగవంత్ కేసరి, ఉత్తమ నటుడు నేచురల్ నాని, ఉత్తమ నటి కీర్తి సురేశ్, ఉత్తమ దర్శకుడు శ్రీకాంత్ ఓదెల.

సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్ (సైమా) - 2024 వేడుకలు దుబాయి వేదికగా ఘనంగా జరిగాయి. దక్షిణాది భాషల సంబంధించిన అతిరథ మహారథులు ఈ వేడుకకు హాజరై సందడి చేశారు. హీరోలు విజయ్ దేవరకొండ, రానా దగ్గుబాటి, నిర్మాతలు అల్లు అరవింద్, టీజీ విశ్వప్రసాద్ వేడుకలో అతిధులుగా పాల్గొన్నారు.

ఈ అవార్డ్స్ లో నేచురల్ స్టార్ నాని సినిమాల హవా కొనసాగింది. దసరా, హాయ్ నాన్న చిత్రాలు అవార్డులు కొల్లగొట్టాయి. 2024 సంవత్సరానికి గానూ 'దసరా' మూవీలో నటనకు ఉత్తమ నటుడిగా నాని, ఉత్తమ నటిగా కీర్తి సురేశ్ అవార్డును అందుకున్నారు.

ఉత్తమ చిత్రంగా గాడ్ అఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ-అనిల్ రావిపూడి, షైన్ స్క్రీన్స్ బ్యానర్ కాంబినేషన్‌లో వచ్చిన 'భగవంత్ కేసరి' నిలిచింది.

సెన్సేషన్ ఆఫ్ ది ఇయర్ అవార్డు ని డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా అందుకున్నారు.

'బేబీ' చిత్రం నాలుగు అవార్డులని సొంతం చేసుకుంది. ఉత్తమ నటుడు (క్రిటిక్స్) గా ఆనంద్ దేవరకొండ, ఉత్తమ దర్శకుడు క్రిటిక్స్ గా సాయి రాజేష్ , ఉత్తమ డెబ్యు నటి గా వైష్ణవి చైతన్య, ఉత్తమ లిరిక్స్ రైటర్ గా అనంత శ్రీరామ్ గా బేబీ చిత్రానికి గాను అవార్డులు అందుకున్నారు.

ఉత్తమ దర్శకుడు పాపులర్ గా శ్రీకాంత్ ఓదెల (దసరా), ఉత్తమ నటి క్రిటిక్స్ గా మృణాల్ ఠాకూర్ (హాయ్ నాన్నా), బెస్ట్ డెబ్యు డైరెక్టర్ గా శౌర్యువ్ (హాయ్ నాన్న), ఉత్తమ డెబ్యు ప్రొడ్యూసర్స్ గా వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, విజయేందర్ రెడ్డి తీగల (హాయ్ నాన్న), ఉత్తమ సంగీత దర్శకుడి గా హేషామ్ అబ్దుల్ వహాబ్ (హాయ్ నాన్న), ఎమర్జింగ్ యాక్టర్ గా సుమంత్ ప్రభాస్ (మేమ్ ఫేమస్) అవార్డులు అందుకున్నారు.

అట్టహాసంగా జరిగిన ఈ వేడుకలో ఎంతోమం హీరో, హీరోయిన్స్ తమ స్పెషల్ పెర్ఫార్మెన్స్ లతో కనువిందు చేశారు.

SIIMA చైర్‌పర్సన్స్ విష్ణు వర్ధన్ ఇందూరి, బృందా ప్రసాద్ అడుసుమిల్లి మాట్లాడుతూ..'సౌత్ ఇండియన్ సినిమాలోని ది బెస్ట్ ని సెలబ్రేట్ చేసుకోవడం ఎంతోఆనందం వుంది. ఈవెంట్ ని ఇంత గ్రాండ్ సక్సెస్ చేసిన సెలబ్రిటీస్ అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు' తెలిపారు.





























## 'సైమా' 2024 అవార్డ్స్ విన్నర్ :

ఉత్తమ చిత్రం: భగవంత్ కేసరి
ఉత్తమ నటుడు పాపులర్ : నాని (దసరా)
ప్రముఖ ఉత్తమ నటి పాపులర్
.: కీర్తి సురేష్ (దసరా)
ఉత్తమ నటి క్రిటిక్స్ : మృణాల్ ఠాకూర్ (హాయ్ నాన్నా)
ఉత్తమ దర్శకుడు పాపులర్
: శ్రీకాంత్ ఓదెల (దసరా)
ఉత్తమ నటుడు క్రిటిక్స్
: ఆనంద్ దేవరకొండ(బేబీ)
సెన్సేషన్ ఆఫ్ ది ఇయర్: సందీప్ రెడ్డి వంగా
ఉత్తమ దర్శకుడు క్రిటిక్స్
: సాయి రాజేష్ (బేబీ)
ఉత్తమ హాస్యనటుడు: విష్ణు(మ్యాడ్)
ఉత్తమ ప్రతినాయకుడు :
దునియా విజయ్ (వీర సింహారెడ్డి )
ఉత్తమ సహాయ నటి:
బేబీ కియారా (హాయ్ నాన్న)
ఉత్తమ సహాయ నటుడు:
దీక్షిత్ శెట్టి (దసరా)
బెస్ట్ డెబ్యు డైరెక్టర్: శౌర్యువ్ (హాయ్ నాన్న)
ఉత్తమ డెబ్యు ప్రొడ్యూసర్స్ : వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, విజయేందర్ రెడ్డి తీగల (హాయ్ నాన్న)
ఎమర్జింగ్ యాక్టర్ : సుమంత్ ప్రభాస్
ఉత్తమ డెబ్యు నటి: వైష్ణవి చైతన్య ( బేబీ )
ఉత్తమ డెబ్యు నటుడు : సంగీత్ శోభన్ (మ్యాడ్ )
ఉత్తమ సంగీత దర్శకుడు : హేషామ్ అబ్దుల్ వహాబ్ (హాయ్ నాన్న)
ఉత్తమ నేపథ్య గాయని : శక్తిశ్రీ గోపాలన్ (హాయ్ నాన్న )
ఉత్తమ గాయకుడు
: రామ్ మిర్యాల (బలగం)
ఉత్తమ లిరిక్స్ రైటర్
: అనంత శ్రీరామ్ (బేబీ)
ఉత్తమ సినిమాటోగ్రాఫర్
: భువన్ గౌడ (సలార్)

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.